manavishwam.com

# మన విశ్వం

VOICE OF THE PEOPLE-POWER OF TRUTH

తెలుగు వార్తా దినపత్రిక

MANAVISHWAM TELUGU DAILY

రూపాన్ని చూసి
మోసపోకు
రూపాయిని చూసి
మురిసిపోకు
రూపమైన రూపాయైన
శాశ్వతం కాదు
మనలోని మంచితనమే శాశ్వతం

వరంగల్ | సంపుటి : 01 | సంచిక : 37 | శనివారం, జూలై 25 2026 | పేజీలు - 8 | వెల : 5/-


ట్రాఫిక్ నిర్వహణకు

# ప్రత్యేక బ్యూరో

- రోడ్డు భద్రతపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు
- ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సంస్థాగత వ్యవస్థ ఏర్పాటు
- స్మార్ట్ సిగ్నలింగ్, సిగ్నల్ ఫ్రీ కారిడార్లపై దృష్టి
- ఓఆర్ఆర్‌పై ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు



**హైదరాబాద్, జూలై 24 (మన విశ్వం):** రాష్ట్రంలో ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేకంగా 'ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరో' ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ వ్యవస్థను శాస్త్రీయంగా అధ్యయనం చేసి, రోడ్డు భద్రతకు సంబంధించి సమగ్ర కార్యాచరణ రూపొందించేలా ఈ బ్యూరోకు ప్రత్యేక సంస్థాగత నిర్మాణం మిగతా 2లో...



నీట్‌పై కేంద్రం--సీజేపీ చర్చలు...

# నిర్ణయం నేడే!

- మూడు డిమాండ్లు కేంద్రం ముందుకు
- ధర్మేంద్ర ప్రధాన్‌రాజీనామాపై గడువు కోరిన కేంద్రం
- నేడు మరో విడత చర్చలు

**న్యూఢిల్లీ, జూలై 24 (మన విశ్వం):** నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం, సీజేపీ ప్రతినిధుల మధ్య శుక్రవారం కీలక చర్చలు జరిగాయి. దాదాపు రెండు గంటల పాటు సాగిన సమావేశంలో విద్యార్థుల ఆందోళనలు, లీకేజీ ఘటన అనంతర పరిణామాలు, భవిష్యత్తులో పరీక్షల నిర్వహణలో తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించినట్లు సీజేపీ ప్రతినిధులు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ముందుంచిన తమ మూడు ప్రధాన డిమాండ్లలో రెండింటిపై సానుకూల స్పందన లభించిందని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అంశంపై మాత్రం నిర్ణయం కోసం ఒక రోజు సమయం కోరినట్లు తెలిపారు. ఢిల్లీలోని విఠల్ పటేల్ హౌస్‌లో జరిగిన ఈ సమావేశంలో కేంద్రం తరఫున మంత్రులు జె.పి. నడ్డా, జితేంద్ర సింగ్ పాల్గొనగా, సీజేపీ తరఫున అధికార ప్రతినిధి సౌరవ్ దాస్, జాతీయ అధికార ప్రతినిధి అశుతోష్ రాంకా హాజరయ్యారు. సమావేశంలో ఇటీవల జరిగిన నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులు, కార్యకర్తలపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోకూడదని సీజేపీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. అలాగే, నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఘటనతో మనస్తాపానికి గురై ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తగిన ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఈ రెండు అంశాలపై కేంద్రం సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. అయితే, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర మిగతా 2లో...

# యువతే దేశ భవిష్యత్తు

- విద్యార్థుల స్వరాన్ని అణచొద్దని హితవు
- ఇందిరాపార్క్‌లో బీఆర్ఎస్వీ నిరసనకు హాజరు




**తెలంగాణ బ్యూరో, జూలై 24 (మన విశ్వం):** దేశవ్యాప్తంగా కొనసాగుతున్న విద్యార్థుల ఉద్యమాలకు మద్దతుగా బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. తన పుట్టినరోజు వేడుకలను రద్దు చేసుకుని నల్లచొక్కా ధరించి నిరసనలో పాల్గొన్న ఆయన, విద్యార్థుల సమస్యలను రాజకీయాలకు అతీతంగా పరిష్కరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు. యువత ఆకాంక్షలను గౌరవించడం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మిగతా 2లో...

యూనిఫారాల పంపిణీ

# నెల రోజుల్లో పూర్తి చేయాలి

- లోటు వర్షపాతంపై అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్లకు సీఎస్ సంజయ్ జాజు కీలక ఆదేశాలు



**హైదరాబాద్, జూలై 24 (మన విశ్వం):** రాష్ట్రంలోని ప్రభుత్వ, నివాస పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫారాలను వచ్చే నెల రోజుల్లోగా అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అదే సమయంలో ఎల్-నినో ప్రభావంతో నెలకొన్న లోటు వర్షపాత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ కార్యాచరణను మిగతా 2లో...

ధర్నా చౌక్ ఎత్తేసి...

# ఇప్పుడు ఉద్యమాలా?

- విద్యార్థులపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదు!
- పరీక్షల లీకేజీలపై గత పాలనను నిలదీసిన మహేష్ కుమార్ గౌడ్
- బాధిత కుటుంబాలకు సాయం చేయాలని డిమాండ్



**హైదరాబాద్, జూలై 24 (మన విశ్వం):** విద్యార్థుల సమస్యలపై బీఆర్ఎస్ చేపడుతున్న ఆందోళనలను టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా తప్పుబట్టారు. విద్యార్థుల సంక్షేమం గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదని, ధర్నా చౌక్‌ను ఎత్తివేసిన మిగతా 2లో...

కాంగ్రెస్‌లో

# కాక రేపిన సామేల్!

- కోమటిరెడ్డి బ్రదర్స్‌పై తీవ్ర ఆరోపణలు
- ప్రోటోకాల్ ఉల్లంఘనపై ఎమ్మెల్యే ఆగ్రహం
- క్షమాపణలు చెప్పిన రాజగోపాల్ రెడ్డి
- ఉమ్మడి నల్గొండ కాంగ్రెస్‌లో బహిర్గతమైన వర్గపోరు



**హైదరాబాద్/భువనగిరి, జూలై 24 (మన విశ్వం):** ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు బహిరంగరూపం దాల్చాయి. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలపై తీవ్ర విమర్శలు చేయడంతో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ప్రోటోకాల్ ఉల్లంఘన, ఎస్సీ నియోజకవర్గాల పట్ల వివక్ష, పార్టీ వ్యవహారశైలిపై సామేల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయగా, రాజగోపాల్ రెడ్డి స్పందిస్తూ తుంగతుర్తి కాంగ్రెస్ నాయకులకు క్షమాపణలు చెప్పడంతో పాటు వ్యక్తిగత విభేదాలు లేవని స్పష్టం చేశారు. తన నియోజకవర్గంలో తనకు సమాచారం ఇవ్వకుండా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యటించడం ప్రజాప్రతినిధిగా తన గౌరవాన్ని దెబ్బతీసిందని మిగతా 2లో...

సైబర్ నేరాలపై

# టెక్నాలజీ అస్త్రం!

- ఈ-జీరో ఎఫ్ఐఆర్ అమలుకు డీజీపీ సి.వి. ఆనంద్ ఆదేశాలు
- సీసీటీఎన్ఎస్ వినియోగం పెంచి దర్యాప్తు వేగవంతం చేయాలని సూచన
- సైబర్ భద్రతలో తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలపాలన్న లక్ష్యం



**హైదరాబాద్, జూలై 24 (మన విశ్వం):** రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ నేరాలకు కళ్లెం వేసేందుకు తెలంగాణ పోలీసు శాఖ సాంకేతిక ఆధారిత పోలీసింగ్‌కు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించింది. సైబర్ భద్రత, ఈ-జీరో ఎఫ్ఐఆర్ వ్యవస్థ, నేరాలు--నేరస్థుల సమాచార వ్యవస్థ (సీసీటీఎన్ఎస్) మిగతా 2లో...

# సంపాదకీయం




## బొద్దింకలను తేలికగా తీసుకోరాదు !

దేశంలో ఏ ఆందోళన జరిగినా దాని వెనక రాజకీయాలు ఉన్నాయని ఆరోపించడం పాలకులకు అలవాటుగా మారింది. అంతే తప్ప ఆ ఆందోళన వెనక ఉన్న సత్యాలను గుర్తించడం లేదు. ఆక్రందనలను వినడం లేదు. ఆందోళనల వెనక ఉన్న సమస్యలను గుర్తించడం లేదు. దేశంలో కాంగ్రెస్, బిజెపిలు ఎవరు పాలకులుగా ఉన్నా జరుగుతున్నది ఇదే. రాష్ట్రాల్లో కూడా ఇదే తరహా పాలనను కొనసాగిస్తున్నారు. దేశంలో ఇప్పుడు కొత్తగా కాక్రోచ్ జనతాపార్టీ చేస్తున్న ఆందోళనను ముందే గ్రహించి, చర్యలు తీసుకోవడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. నీట్ పేపర్ లీక్ అయిన వెంటనే పలు రకాలుగా నిరసనలు వ్యక్తం అయ్యాయి. కానీ కేంద్రం చూసీచూడనట్లు ఉంటూ వచ్చింది. తమకు తోచిన విధంగా చర్యలు తీసుకుంది. మళ్లీ పరీక్ష నిర్వహణకు షెడ్యూల్ ప్రకటించింది. అయితే ఇప్పుడు బొద్దింకల ఆందోళన వెనక కేవలం ఒక్క నీట్ పరీక్ష మాత్రమే లేదన్న సత్యాన్ని ఇప్పటికీ పాలకులు గుర్తించడం లేదు. బొద్దింకలు ఎవరన్నదాని పై ఆరా తీసి, వారి వెనక పాకిస్థాన్, అమెరికా, కాంగ్రెస్, ఆప్ ఉందన్న ఆరోపణలను ముందుకోసి, సమస్యలను పక్కన పెడుతున్నారు. కానీ బొద్దింకల వెనక ఆక్రోశం ఉంది. ఆందోళన ఉంది. ఆవేదనా ఉంది. దీనిని అర్థం చేసుకోవడంలో, పరిష్కరించడంలో పాలకులు ఘోరంగా విఫలం అవుతున్నారు. ఎల్‌నినో వస్తే నీటి కరువు లేకుండా చేసుకునే ఆలోచనలు కూడా పాలకులు చేయడం లేదు. జలవనరులను శాశ్వతంగా ఉపయోగించుకునే ప్రణాళికలు లేవంటే వీరిని ఏమనాలి. అందుకే ఇవన్నీ కలగలిపిన నిరసనలే ఢిల్లీలో బొద్దింకల ఆందోళనలకు ప్రతిరూపంగా చూడాలి. దేశంలో నిరాశా,నిస్పృహలో ఉన్న యువత వేదిక కోసం చూస్తోంది. బొదింకల గుంపు వెనకాల ఉండి తమ ఆందోళనల ఆజ్యాన్ని పోశారు. అంతే తప్ప వీటి వెనక ఎవరున్నారన్నది వారికి అవసరం లేదు. బిజెపి 12 ఏళ్ల పాలనలో పేరుకుపోతున్న అనేకానేక సమస్యలపై యువతలో దాగివున్న ఆగ్రహం పెల్లుబికింది. అంతకుముందు యూపిఎ పదేళ్ల పాలనలోనూ ఇలాంటి కోపమే యువతలో ఆవహించింది. దానిని బిజెపి క్యాష్ చేసుకుని అధికారానికి వచ్చింది. అధికారంలో ఉన్న వారు సమస్యలను గుర్తెరిగి పరిష్కరించడం అలవాటు చేసుకోవడం లేదు. ఏసి గదుల్లో కూర్చుని పోలీసులు ఇచ్చిన నివేదికలను ముందేసుకుని చేస్తున్న చర్య కారణంగా ప్రజల మనస్సులను తెలుసుకోలేక పోతున్నారు. దేశంలో ధరలు పెరుగుతున్నాయి. విద్య, వైద్యం ఖరీదైనదిగా మారింది. ఆస్పత్రులు మాఫియాగా మారాయి. ప్రజల రక్తాన్ని జలగల్లా పీలుస్తున్నాయి. స్కూళ్లు, కాలేజీలు లక్షల్లో ఫీజులు గుంజుతున్నాయి. నిరుద్యోగం ఏటికేడు పెరుగుతోంది. అలాగే రూపాయి విలువ పడిపోతోంది. ఇవన్నీ కూడా తక్షణం పరిష్కరించాల్సిన సమస్యలు. పాలకులు అన్నవారికి ఇదే ముఖ్యం కావాలి. కానీ సమస్యలను గుర్తించకుండా, వీటిపై ఎక్కడా మోడీ ప్రభుత్వం ఫోకస్ పెట్టిన దాఖలాలు లేవు. నాయకుల జీతాలు పెరిగాయి. అలా అనడం కన్నా పెంచేసుకున్నారు. ఎమ్మెల్యేలు, ఎంపిల జీతాలు, భత్యాలను ఇబ్బడిముబ్బడిగా పెంచుకున్నారు. కార్లు, విమాన ప్రయాణాలు అన్నీ ప్రజల డబ్బుతోనే ఎంజాయ్ చేస్తున్నారు. అధికారంలోకి రాగానే కోట్లు వెచ్చించి బంగళాలు కట్టుకుంటున్నారు. ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనం వృధా చేస్తున్నారు. కమీషన్లకు కక్కుర్తి పడుతున్నారు. కానీ వీటివల్ల ప్రజలకు మిగిలింది సున్నా. తెలివి ఉండి కాస్తా చదువుకున్న వారంతా విదేశాలకు వెళ్లిపోతున్నారు. అక్కడే ఉన్నవారు తిండికి లేక, ఉద్యోగం రాక, కూలీ దొరక్క అల్లాడిపోతున్నారు. చదువుకున్న వారి పరిస్థితి మరీ దయనీయంగా ఉంది. బిజెపి అధికారంలోకి వచ్చిన తరవాత పెద్ద ఎత్తున పరిశ్రమలు స్థాపన లాంటివి జరగడం లేదు. ఉన్న పరిశ్రమలను మూసేస్తున్నారు. ఇలాంటివన్నీ కూడా నిరుద్యోగ, చదువుకున్న యువతలో అసహనం పెంచుతోంది. సర్ ప్రక్రియ లాంటివి తీసుకుంటే చాలా క్లిష్టంగా ఉంది. చదువుకున్న వారే ఈ ప్రక్రియలో పాల్గొనడం కష్టంగా ఉంది. దేశంలో మోసాలు, దగాలు, రకరకాల ఆన్‌లైన్ మోసాలు పెరిగాయి. చట్టాలు ఉన్నా, ఉన్నవాడికే చుట్టంగా మారాయి. ప్రధాని మోడీ ప్రజలతో మమేకం అయి వుంటే ఇవన్నీ తెలిసేవి. కానీ మోడీ పార్లమెంటుకు రావడం తక్కువే. అక్కడ చర్చల్లో పాల్గొనడం కూడా తక్కువే. గతంలోలాగా ఇప్పుడు పార్లమెంటులో చర్చలకు అవకాశం లేకుండా పోయింది. ప్రపంచవ్యాప్తంగా నియంతృత్వ ధోరణులను వ్యతిరేకించే వారంతా రోడ్లెక్కుతున్నారు. ఆక్రమిత కాశ్మీర్ కావచ్చు, అర్జెంటీనా కావచ్చు... ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసనలకు దిగుతున్నారు. సమస్య చిన్నదే అని మనం అనుకుంటే సరిపోదని గుర్తించాలి. ఎందుకంటే అంతరాంతరాల్లో దాగివున్న ఆందోళనలకు, ఆగ్రహానికి ప్రతిరూపమే కాక్రోచ్ ఉద్యమం. గనులు, భూములు, ఫ్యాక్టరీల మీద ఆధిపత్యం ఉన్నవాళ్లంతా అధికారంలో ఉంటున్నారు. ఆ సంపదపై ఆధిపత్యాన్ని కొనసాగించటానికి అధికారం అడ్డం పెట్టుకుంటున్నారు. ఇలాంటి సమయాల్లో సోషల్ మీడియా ప్రజాగ్రహాన్ని కొంతమేరకు కదిలించేలా చేయగలుగుతోంది. కోట్లాది గొంతుకలను ఏకం చేస్తోంది. గతంలో ఎప్పుడూ ఇంతటి వైవిధ్య, విశాల వేదిక ప్రజలకు అందుబాటులో లేదు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించలేని పరిస్థితిని సృష్టించిన తర్వాత సోషల్ మీడియానే జననాడిగా మారుతోంది. అసమ్మతులకూ, అసంతృప్తులకూ వేదికగా మారక తప్పటంలేదు. టీవీలూ, పత్రికలూ అధికార పార్టీలకు బాకాలుగా మారిన ప్రస్తుత ప్రపంచంలో సోషల్ మీడియా ప్రజలను ఏకతాటిపైకి తెస్తోంది. అన్ని దేశాల్లోనూ యువత సోషల్ మీడియానే ఆసరాగా చేసుకుని ప్రభుత్వాలను ప్రశ్నించటం మొదలు పెట్టారు. పాలకులు చేస్తున్న తప్పులపై ఎప్పటికప్పుడు విమర్శలు చేస్తున్నారు. జవాబుదారీతనం కోసం డిమాండు చేస్తున్నారు. అలా చేయడంలో భాగంగానే నీట్‌లో జరిగిన అవకతవకలకు బాధ్యతగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిగిపోవాలని కోరటం ద్వారా కాక్రోచ్ పార్టీ కార్యక్షేత్రంలోకి దిగింది.పనిపాటాలేని కొందరు యువత సోషల్‌మీడియా ద్వారా అనవసరంగా యాగీ చేస్తున్నారని, సమాజ జీవనానికి వారు బొద్దింకలుగా మారారని సాక్షాత్తూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యలు చేసినట్లుగా వచ్చిన వార్తలు దావానలంగా మారి ఒక ఉద్యమరూపాన్ని సంతరించుకోవటం యాదృచ్ఛికం కాదు. ఇది ఒక ప్రేరణ మాత్రమే. ప్రతిపక్షాలు కూడా విశ్వసనీయత కోల్పోవడంతో యువతకు ఇక తామే కార్యక్షేత్రంలోకి దిగడం అన్నది కాక్రోచ్ పార్టీని చూస్తే అర్థం అవుతోంది. నైతిక బాధ్యత లేకపోతే ప్రజాస్వామ్యానికి విలువే లేదు. ప్రజాస్వామ్యం,జవాబుదారీతనం కోసమే యువత వీధులకు ఎక్కింది. 2011 నాటి అన్నాహజారే అవినీతి వ్యతిరేక ఉద్యమం, శ్రీలంకలో ఆర్థిక సంక్షోభానికి వ్యతిరేకంగా సాగిన నిరసనలు, బంగ్లాదేశ్ విద్యార్థుల ఆందోళనలు, నేపాల్‌లో తిరుగు బాటు, కెన్యాలో జెన్‌జీ ఉద్యమం లాంటివన్నీ సోషల్ మీడియానే అధికంగా ఉపయోగించుకున్నాయి. పాలకుల అపసవ్య విధానాలపై ప్రశ్నలు తలెత్తగానే స్పందించి ఉంటే సమస్యలు రావు. బొద్దింకలు ఎన్ని మందులు కొట్టినా, పుట్టుకుని వస్తూనే ఉంటాయి. పరిష్కారం చూపించనంతవరకు సమస్యలు పుడుతుంటాయి. యువత పాలకులను ప్రశ్నిస్తూనే ఉంటుంది. పాలకుల ఆలోచనా విధానం మారాలి. దేశం కోసం అవసర మైన పనులనే చేయాలి. అప్పుడే దేశం బాగుపడుతుంది. మాటలతో ఎంతోకాలం మభ్య పెట్టలేమని గుర్తిస్తే, బొద్దింకల బాధా ఉండదు.

## ట్రాఫిక్ నిర్వహణకు

ఉండాలని స్పష్టం చేశారు.
శుక్రవారం ఎంసీఆర్ హెచ్ఆర్డీలోని బోధి పెవిలియన్‌లో ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రతపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి ఈ మేరకు కీలక సూచనలు చేశారు. ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను ప్రతి రెండు నుంచి మూడు నెలలకు ఒకసారి సమీక్షించాలని అధికారులను ఆదేశించారు.ట్రాఫిక్ వ్యవస్థలో కేవలం నిబంధనల అమలుకే పరిమితం కాకుండా, క్రమబద్ధీకరణపై ప్రధాన దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. వాతావరణ మార్పులు, కార్యాలయాల పనివేళలు, రద్దీ సమయాలు, స్థానిక పరిస్థితులు, ప్రజల జీవనశైలిని పరిగణనలోకి తీసుకుని ట్రాఫిక్ నిర్వహణకు ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. కొత్త రహదారులు, ఫ్లైఓవర్లు లేదా ఇతర మౌలిక సదుపాయాలు నిర్మించే ముందు ట్రాఫిక్ అధ్యయనం తప్పనిసరిగా నిర్వహించాలని స్పష్టం చేశారు.ఔటర్ రింగ్ రోడ్డుపై తరచూ జరుగుతున్న ప్రమాదాలను



దృష్టిలో ఉంచుకుని భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని సీఎం ఆదేశించారు. ఓఆర్ఆర్‌పై ఇష్టానుసారంగా వాహనాలు నిలిపివేయకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, ప్రమాదాల నివారణకు సాంకేతిక చర్యలను అమలు చేయాలని సూచించారు. హైదరాబాద్ నగరంలో స్మార్ట్ సిగ్నలింగ్ విధానాన్ని సమగ్రంగా అధ్యయనం చేసి అమలు చేసే అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి చెప్పారు. నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు అవసరమైన చోట అండర్‌పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్‌లు నిర్మించాలని, సాధ్యమైనంత వరకు సిగ్నళ్ల వద్ద వాహనాలు నిలిచిపోకుండా సిగ్నల్ ఫ్రీ కారిడార్‌ల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు పి. సుదర్శన్ రెడ్డి, కె. రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్‌తో పాటు రవాణా, పోలీసు, రోడ్లు-భవనాల శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నీట్‌పై కేంద్రం--

ప్రధాన్ రాజీనామా అంశంపై తక్షణ నిర్ణయం తీసుకోలేమని, ఒక రోజు గడువు ఇవ్వాలని కేంద్ర ప్రతినిధులు కోరినట్లు సీజేపీ వెల్లడించింది. ఈ అంశంపై శనివారం మరోసారి చర్చించి తుది నిర్ణయం వెల్లడిస్తామని కేంద్రం హామీ ఇచ్చినట్లు పేర్కొంది.నీట్ పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచడం, ప్రశ్నపత్రాల లీకేజీలను పూర్తిగా అరికట్టడం కోసం ఐదు కీలక సూచనలను కూడా కేంద్రం దృష్టికి తీసుకెళ్లినట్లు సీజేపీ తెలిపింది. పరీక్షల నిర్వహణలో లోపాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన వ్యవస్థను అమలు చేయాలని కోరినట్లు వివరించింది.శనివారం మరో విడత చర్చలు జరగనున్నట్లు కేంద్ర మంత్రి జె.పి. నడ్డా తెలిపినట్లు సీజేపీ ప్రతినిధులు వెల్లడించారు. తమ అన్ని డిమాండ్లపై స్పష్టమైన నిర్ణయం వెలువడే వరకు ఆందోళన కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అంశంపై కేంద్రం తీసుకునే నిర్ణయంపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. శనివారం జరిగే సమావేశం అనంతరం వెలువడే అధికారిక ప్రకటనతో తదుపరి పరిణామాలపై స్పష్టత వచ్చే అవకాశముంది.

## యువతే దేశ భవిష్యత్తు

కేటీఆర్ మాట్లాడు తూ.. "యువతే దేశ భవిష్యత్తు " అని పేర్కొన్నారు. నేటి జెన్‌జెడ్ తరం సామాజిక మాధ్యమాల ద్వారా తమ అభిప్రాయాలను దేశవ్యాప్తంగా బలంగా వినిపిస్తోందని, అలాంటి యువశక్తిని ఎట్టి పరిస్థితుల్లోనూ తక్కువ అంచనా వేయరాదని అన్నారు. ప్రజాస్వామ్యంలో యువత స్వరం కీలకమని, వారి ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని పేర్కొన్నారు.
నేపాల్‌లో యువత ఉద్యమాల ప్రభావంతో ప్రభుత్వాల్లో మార్పులు చోటుచేసుకున్న విషయాన్ని ప్రస్తావించిన కేటీఆర్.. యువత ఆవేదనను నిర్లక్ష్యం చేయడం ఏ ప్రభుత్వానికీ శ్రేయస్కరం కాదన్నారు. ప్రజల అభిప్రాయాలను అణచివేయడం కంటే వాటిని వినిపించే అవకాశాన్ని కల్పించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి అనుగుణమని వ్యాఖ్యానించారు.
సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన ఉద్యమానికి ప్రధాన స్రవంతి మీడియా తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని ఆరోపించిన ఆయన.. అయినప్పటికీ విద్యార్థులు సోషల్ మీడియాను వేదికగా చేసుకుని తమ సమస్యలను దేశ ప్రజల ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు. శాంతియుత నిరసన ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధ హక్కు అని, అలాంటి ఉద్యమాలను అణచివేయడం కంటే ప్రజల అభిప్రాయాలను గౌరవించడం ప్రభుత్వాల కర్తవ్యమని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపేందుకు వస్తున్న సమయంలో కాంగ్రెస్ నాయకులు తమను అడ్డుకున్నారని కేటీఆర్ ఆరోపించారు. రాజకీయ విభేదాలను పక్కనబెట్టి విద్యార్థుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వాలు దృష్టి సారించాలని సూచించారు.
అత్యాచార కేసుల్లో నిందితులపై చర్యల విషయంలో వివక్ష కనిపిస్తోందని విద్యార్థులు లేవనెత్తుతున్న ప్రశ్నలకు అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశం, ధర్మం పేరుతో మాట్లాడే వారు ముందుగా యువత ఆవేదనను అర్థం చేసుకోవాలని సూచించారు.




దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్న విద్యార్థుల డిమాండ్లను గౌరవించి వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. అవసరమైతే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా విద్యార్థుల ఉద్యమానికి అండగా నిలుస్తారని తెలిపారు. కరోనా సమయంలోనే పిల్లలు, యువత దేశ ముఖచిత్రాన్ని మార్చగల శక్తిగా కేసీఆర్ పేర్కొన్న విషయాన్ని గుర్తు చేస్తూ, యువత సామర్థ్యాలను సరైన దిశలో వినియోగిస్తే దేశాభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని అన్నారు. ప్రభుత్వాలు విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించే విధానాలతో ముందుకు రావాలని ఆయన కోరారు.

## యూనిఫారాల పంపిణీ

వెంటనే అమలు చేయాలని, రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.శుక్రవారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎస్ పాఠశాల యూనిఫారాల తయారీ, పంపిణీ పురోగతితో పాటు రాష్ట్రంలోని వర్షాభావ పరిస్థితులను సమీక్షించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు యూనిఫారాల పంపిణీని గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.
యూనిఫారాల కుట్టు పనుల కోసం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 26 వేల మంది స్వయం సహాయక సంఘాల మహిళలను గుర్తించినట్లు అధికారులు వివరించారు. విద్యార్థులకు అందించే యూనిఫారాలు, బూట్లు, ఇతర పాఠశాల కిట్ల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని సీఎస్ స్పష్టం చేశారు. పంపిణీ అనంతరం విద్యార్థుల నుంచే నేరుగా అభిప్రాయాలు సేకరించి నాణ్యతను అంచనా వేయాలని సూచించారు. జిల్లా, మండల స్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేసి పంపిణీ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్లకు ఆదేశించారు.
వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్రంలో కొనసాగుతున్న ఎల్-నినో ప్రభావంపై కూడా విస్తృతంగా చర్చించారు. భారత వాతావరణ శాఖ తాజా నివేదికల ప్రకారం ఇప్పటివరకు రాష్ట్రంలో సగటున 27 శాతం లోటు వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు. కేవలం ఏడు జిల్లాల్లో మాత్రమే సాధారణ వర్షపాతం నమోదుకాగా, మిగిలిన 385 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు కొనసాగుతున్నట్లు వివరించారు. రైతులకు వాతావరణ సమాచారాన్ని వాట్సాప్ ద్వారా నిరంతరం చేరవేస్తున్నామని వెల్లడించారు.కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లోనూ వర్షపాతం తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో ప్రధాన జలాశయాల్లోని నీటిని తాగునీటి అవసరాల కోసం నిల్వ ఉంచుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గుచూపేలా వ్యవసాయశాఖ విస్తృత ప్రచారం నిర్వహించాలని సీఎస్ సూచించారు. ప్రత్యామ్నాయ పంటలకు కనీస మద్దతు ధర అందుబాటులో ఉన్న విషయాన్ని రైతులకు వివరించాలని ఆదేశించారు.సెప్టెంబర్ నెలలో కూడా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశమున్నందున అన్ని శాఖలు ముందస్తు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సంజయ్ జాజు సూచించారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో వ్యవసాయ కుంటల నిర్మాణాన్ని వేగవంతం చేయడంతో పాటు ప్రతి 45 రోజులకు మండల స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహించి పరిస్థితులను అంచనా వేయాలని కలెక్టర్లకు ఆదేశించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సవ్యసాచి ఘోష్, దాన కిషోర్, నీటిపారుదల శాఖ కార్యదర్శి శ్రీధర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, వ్యవసాయ శాఖ సంచాలకుడు గోపీ, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ దివ్య, పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు నవీన్ నికోలస్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. విద్య, వ్యవసాయం, వర్షాభావ పరిస్థితులపై అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ ఆదేశాలను సమర్థంగా అమలు చేయాలని సీఎస్ పునరుద్ఘాటించారు.

## ధర్నా చౌక్ ఎత్తేసి...

పార్టీనే ఇప్పుడు ఉద్యమాల పేరుతో రాజకీయాలు చేయ డం విడ్డూరమని విమర్శించారు. ధర్నా చౌక్ వద్ద నిరసనలు చేపట్టే ముందు కేటీఆర్ ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల సమస్యలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే, బీఆర్ఎస్ పాలనలో చోటుచేసుకున్న పరిణామాలపై ముందుగా సమాధానం చెప్పాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వృద్ధాప్యంలోనూ విద్యార్థుల తరఫున పోరాడుతుంటే, ప్రతిపక్ష నేత కేసీఆర్ మాత్రం ఉద్యమాలకు దూరంగా ఉండటం ఎందుకని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు మద్దతుగా కొడంగల్‌లో నిరసనలో పాల్గొన్న విషయాన్ని గుర్తు చేశారు.ఇంటర్మీడియట్ విద్యార్థుల మరణాలకు సంబంధించిన గ్లోబరీనా సంస్థ వ్యవహారాన్ని ప్రస్తావించిన మహేష్ కుమార్ గౌడ్.. ఆ ఘటనపై పూర్తి నివేదికను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు. అదే సంస్థ పేరు మార్చుకుని ఇప్పటికీ కార్యకలాపాలు కొనసాగిస్తోందని ఆరోపించారు. ఈ వ్యవహారంలో కేటీఆర్ పాత్రపైనా అనుమానాలు ఉన్నాయని పేర్కొంటూ, సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ పాలనలో గ్రూప్-1 సహా పలు నియామక పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ కావడంతో వేలాది మంది నిరుద్యోగ యువత నష్టపోయారని ఆరోపించారు. ఉద్యోగ నోటిఫికేషన్ల అమలులోనూ అప్పటి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇప్పుడు నీట్ అంశంపై బీఆర్ఎస్ చేస్తున్న ఆందోళనలు రాజకీయ ప్రయోజనాల కోసమేనని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ ఖాతాల్లో రూ. 1,400 కోట్ల నిధులు ఉన్నాయని పేర్కొంటూ, అందులో కొంత మొత్తాన్ని విద్యార్థుల మరణాలతో నష్టపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయంగా ఇవ్వాలని మహేష్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. విద్యార్థుల భావోద్వేగాలను రాజకీయాలకు వాడుకోవద్దని, బీఆర్ఎస్ నిర్వహించే కార్యక్రమాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల హక్కులు, భవిష్యత్తు పరిరక్షణ కోసమే కాంగ్రెస్ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

## కాంగ్రెస్‌లో ...

ఎమ్మెల్యే సామేల్ మండిపడ్డారు. తుంగతుర్తికి ఒక ఎమ్మెల్యే ఉన్నాడనే విషయం కూడా మంత్రికి తెలియదా అని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వకుండా పర్యటనలు చేయడం ప్రోటోకాల్‌కు విరుద్ధమని అన్నారు.
కోమటిరెడ్డి సోదరులు ఎస్సీ నియోజకవర్గాలను చిన్నచూపు చూస్తున్నారని, మాదిగల పట్ల వివక్ష చూపుతున్నారని సామేల్ ఆరోపించారు. మాదిగలు ఎవరికీ బానిసలు కాదని స్పష్టం చేసిన ఆయన, ఇదే పరిస్థితి కొనసాగితే ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షుడు స్పందించి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌లో అందరికీ సమాన గౌరవం ఉండాలని, నాయకుల వ్యవహారశైలిపై పార్టీ అధిష్ఠానం దృష్టి సారించాలని కోరారు.సామేల్ వ్యాఖ్యలపై భువనగిరిలో స్పందించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, తనకు ఎవరితోనూ వ్యక్తిగత విభేదాలు లేవని స్పష్టం చేశారు. తుంగతుర్తి కాంగ్రెస్ నాయకులకు తాను క్షమాపణలు చెబుతున్నానని, కార్యకర్తలు ఎవరూ సామేల్ వ్యాఖ్యలకు ప్రతిస్పందించవద్దని సూచించారు.
తుంగతుర్తి నుంచి సామేల్‌కు కాంగ్రెస్ టికెట్ ఇప్పించడంలో తాను కీలక పాత్ర పోషించానని, ఆయన విజయం కోసం తన అభిమానులు కష్టపడ్డారని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. అలాంటి పరిస్థితుల్లో ఇప్పుడు తనపైనే విమర్శలు చేయడం బాధాకరమన్నారు. "తప్పుడు వ్యక్తిని బరిలోకి దింపి గెలిపించాను" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.
ఆయారాం--గయారాంలకు తాను భయపడనని, బీఆర్ఎస్ నుంచి వచ్చిన వారిని కూడా గౌరవిస్తానని రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పార్టీ మారిన వ్యక్తిని తానేనని గుర్తు చేశారు. సామేల్‌పై తాను ఎప్పుడూ వ్యక్తిగత వ్యాఖ్యలు చేయలేదని స్పష్టం చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి నిజాయితీగా పనిచేసిన కార్యకర్తలకు న్యాయం జరగాలని, ఈ విషయంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ చొరవ తీసుకోవాలని రాజగోపాల్ రెడ్డి కోరారు.

## సైబర్ నేరాలపై

అమలుపై రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ సి.వి. ఆనంద్ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని పోలీసు యూనిట్ల అధికారులతో సమీక్ష నిర్వహించారు. సైబర్ భద్రత సూచికల్లో తెలంగాణను జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో నిలపాలంటే ప్రతి యూనిట్ మరింత సమర్థంగా పనిచేయాలని స్పష్టం చేశారు.దేశవ్యాప్తంగా సైబర్ మోసాలు, ముఖ్యంగా 'డిజిటల్ అరెస్ట్' పేరుతో జరుగుతున్న మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర గృహ మంత్రిత్వ శాఖ కూడా అప్రమత్తంగా ఉందని డీజీపీ పేర్కొన్నారు. భారత సైబర్ నేరాల సమన్వయ కేంద్రం (×4జ) రాష్ట్రాల పనితీరును తొమ్మిది కీలక ప్రమాణాల ఆధారంగా నిరంతరం అంచనా వేస్తోందని గుర్తుచేస్తూ, తెలంగాణ మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.ఈ-జీరో ఎఫ్ఐఆర్ అమలు రాష్ట్రవ్యాప్తంగా ఇంకా పూర్తి స్థాయిలో జరగడం లేదని డీజీపీ అసంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని జిల్లాల్లో ఈ విధానాన్ని సమర్థంగా అమలు చేయాలని సూచించారు. గత రెండు రోజుల్లో తెలంగాణ రాష్ట్ర సైబర్ భద్రతా కేంద్రం ఆధ్వర్యంలో దాదాపు 20 ఈ-జీరో ఎఫ్ఐఆర్‌లు నమోదు కావడాన్ని అభినందిస్తూ, ఇదే వేగాన్ని అన్ని యూనిట్లు కొనసాగించాలని చెప్పారు.సైబర్ నేరాల దర్యాప్తులో సీసీటీఎన్ఎస్‌ను పూర్తి స్థాయిలో వినియోగించాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత సమర్థంగా ఉపయోగించి కేసుల పరిష్కార వేగాన్ని పెంచాలని అధికారులకు సూచించారు. పోలీసు సిబ్బందికి నిరంతర శిక్షణతో పాటు ప్రజల్లో సైబర్ భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ప్రజల ఆర్థిక భద్రతకు సైబర్ నేరాల నియంత్రణ అత్యంత కీలకమని పేర్కొన్న డీజీపీ, అన్ని పోలీసు యూనిట్లు సమన్వయంతో పనిచేసి ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడంతో పాటు తెలంగాణను సైబర్ భద్రతలో దేశానికి ఆదర్శ రాష్ట్రంగా నిలపాలని పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ పాలనపై హరీశ్‌రావు విమర్శలు

- సాగునీరు, తాగునీరు, విద్యుత్‌లో ప్రభుత్వం విఫలమైందని ఆరోపణ
- సోలేపేట విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీ
- రైతులకు 24 గంటల విద్యుత్ ఇవ్వాలని డిమాండ్



**యాదాద్రి భువనగిరి, జూలై 24 (మన విశ్వం):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీరు, తాగునీరు, విద్యుత్ సరఫరాలో పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు విమర్శించారు. ఆలేరు నియోజకవర్గం బొమ్మలరామారం మండలంలోని సోలేపేట విద్యుత్ సబ్‌స్టేషన్‌ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, విద్యుత్ సరఫరా వివరాలను పరిశీలించి అనంతరం మీడియాతో మాట్లాడారు. సబ్‌స్టేషన్ లాగ్‌బుక్‌ను పరిశీలించగా రైతులకు గతంలో ఇచ్చిన విద్యుత్ సరఫరా గంటలను తగ్గించి ప్రస్తుతం రోజుకు 12 గంటలు మాత్రమే ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు సిబ్బంది తెలిపారని హరీశ్‌రావు ఆరోపించారు. ప్రభుత్వం చెబుతున్న 12 గంటల సరఫరాలో కూడా పలుమార్లు ట్రిప్పింగ్ జరుగుతోందని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బొమ్మలరామారంలో మహిళలు రెండు రోజులకు ఒకసారి మాత్రమే తాగునీరు వస్తోందని తనకు విన్నవించుకున్నారని హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ హయాంలో మిషన్ భగీరథ ద్వారా నిరంతర తాగునీరు అందించామని, ప్రస్తుతం ఉన్న వ్యవస్థను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం సమర్థంగా నిర్వహించలేకపోతోందని ఆరోపించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ప్రజలు తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించడమే బీఆర్‌ఎస్ విధానమని హరీశ్‌రావు అన్నారు. విద్యుత్ కోతల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా రైతులు సబ్‌స్టేషన్ల ఎదుట ఆందోళనలు చేస్తున్నారని పేర్కొన్నారు. యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తి నిలిచిపోవడంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీ, ఇతర ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని హరీశ్‌రావు ఆరోపించారు. రైతు బీమా కింద అర్హులైన కుటుంబాలకు పరిహారం అందడం లేదని, వేలాది దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. రైతుల సంక్షేమానికి సంబంధించిన అన్ని పథకాల అమలుపై ప్రభుత్వం తక్షణమే సమీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. యాదాద్రి, భద్రాద్రి విద్యుత్ కేంద్రాల్లో నిలిచిపోయిన విద్యుత్ ఉత్పత్తిని వెంటనే పునరుద్ధరించి రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని హరీశ్‌రావు కోరారు. అలాగే మిషన్ భగీరథ పథకంపై సమగ్ర సమీక్ష నిర్వహించి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు ప్రతిరోజూ తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఓటర్ల జాబితా సవరణపై సమీక్ష



- ఆత్మకూరు మండలంలో బీఎల్‌ఏలతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమావేశం
- పారదర్శకంగా ఓటర్ల నమోదు ప్రక్రియ చేపట్టాలని సూచన
- ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించాలని పిలుపు

**యాదాద్రి భువనగిరి, జూలై 24 (మన విశ్వం ):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్ల సమీక్ష సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఓటర్ల జాబితా సవరణను సమర్థవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు, బూత్ లెవల్ ఏజెంట్లతో సమావేశమై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో పూర్తి పారదర్శకతతో ఓటర్ల జాబితా సవరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మినహాయింపుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలన నిర్వహించాలని బూత్ లెవల్ ఏజెంట్లకు మంత్రి సూచించారు. కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరినీ జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కే పునాదిగా నిలుస్తుందని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతి అర్హుడికి ఆ హక్కు చేరేలా బాధ్యతాయుతంగా వ్యవహరించడం అధికారుల, బూత్ లెవల్ ఏజెంట్ల కర్తవ్యమని అన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని స్పష్టం చేశారు. సమీక్ష సమావేశంలో అధికారులు ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పురోగతిని వివరించారు. కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల అంశాలపై చర్చించి, నిర్ణీత గడువులో ప్రక్రియను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలపై మంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో అధికారులు, బూత్ లెవల్ ఏజెంట్లు పాల్గొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసేలా ఓటర్ల జాబితా సవరణను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు.

# డీఏవీ హైస్కూల్‌ను ప్రారంభించిన భట్టి

- మణుగూరులో నూతన విద్యాసంస్థ ప్రారంభం
- నాణ్యమైన విద్యతో భావితరాలకు బలమైన పునాది
- విద్యా మౌలిక వసతుల బలోపేతానికి ప్రభుత్వ కట్టుబాటు



**మణుగూరు, జూలై 24 (మన విశ్వం ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులోని భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ టౌన్‌షిప్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డీఏవీ హైస్కూల్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల భవనాన్ని పరిశీలించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ నాణ్యమైన విద్యే సమాజ ప్రగతికి బలమైన పునాదని అన్నారు. ప్రతి విద్యార్థికి ఉత్తమ విద్యా అవకాశాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. ఆధునిక సౌకర్యాలతో కూడిన విద్యాసంస్థలను అభివృద్ధి చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. విద్యా మౌలిక వసతులను మరింత బలోపేతం చేసి విద్యార్థులకు మెరుగైన అభ్యాస వాతావరణాన్ని కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని భట్టి విక్రమార్క చెప్పారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య విద్యా అవకాశాల్లో అంతరాన్ని తగ్గించే దిశగా చర్యలు చేపడుతున్నామని వివరించారు.

భావితరాల భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యాసంస్థలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విద్యార్థుల్లో విజ్ఞానం, నైపుణ్యాలు పెంపొందించే విధంగా విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. డీఏవీ హైస్కూల్ ప్రారంభంతో భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ పరిసర ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి రానుంది. ఆధునిక సదుపాయాలతో కూడిన ఈ పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి దోహదపడుతుందని అధికారులు తెలిపారు. పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యాశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు. నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు అందరూ సహకరించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

# ప్రమాద బాధిత కుటుంబానికి పరామర్శ



- దత్తప్పగూడెంలో కుటుంబ సభ్యులను కలిసిన మంత్రి
- సందీప్ చిత్రపటానికి నివాళు లర్పించిన కోమటిరెడ్డి
- ప్రభుత్వం, పార్టీ అండగా ఉంటాయని భరోసా

**యాదాద్రి భువనగిరి, జూలై 24 (మన విశ్వం ):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఎలుగు యాదయ్య, పార్వతమ్మ దంపతుల కుమారుడు సందీప్ ఇటీవల ప్రమాదంలో మృతి చెందడంతో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సందీప్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సందీప్ అకాల మరణం ఎంతో బాధాకరమని పేర్కొన్నారు. ఇలాంటి విషాదం ఆ కుటుంబానికి తీరని లోటని అన్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. మృతుడి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఆ కుటుంబానికి ప్రసాదించాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు మంత్రి తెలిపారు. కుటుంబ సభ్యుల బాధను పంచుకుంటూ వారికి ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని మంత్రి భరోసా ఇచ్చారు. అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని తెలిపారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా తోడుగా నిలుస్తామని పేర్కొన్నారు. గ్రామస్తులు, స్థానిక నాయకులు కూడా సందీప్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ ఘటన గ్రామంలో విషాద వాతావరణాన్ని నెలకొల్పిందని పేర్కొన్నారు. మంత్రి పర్యటన సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు. సందీప్‌కు నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి అవసరమైన సహాయంపై అధికారులు దృష్టి సారించాలని ఈ సందర్భంగా సూచించారు.

# ఖమ్మం తాగునీటిపై అప్రమత్తంగా ఉండాలి

- ఏన్కూర్ రెగ్యులేటర్ వద్ద జలాల ప్రవాహాన్ని పరిశీలించిన భట్టి
- ఏ గ్రామంలోనూ తాగునీటి కొరత రాకుండా అధికారులకు ఆదేశం
- ప్రజలకు నిరంతర తాగునీటి భద్రతే ప్రభుత్వ లక్ష్యం



**ఖమ్మం, జూలై 24 (మన విశ్వం):** ఖమ్మం జిల్లా ప్రజలకు తాగునీటి కొరత తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం ఏన్కూర్ రెగ్యులేటర్ వద్ద సీతారామ ప్రాజెక్టు నుంచి నాగార్జునసాగర్ ఎడమ కాలువలోకి విడుదలవుతున్న గోదావరి జలాల ప్రవాహాన్ని పరిశీలించిన ఆయన, అధికారులతో పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'ఎల్ నినో' ప్రభావం ఎంత తీవ్రంగా ఉన్నప్పటికీ జిల్లాలోని ఏ ఒక్క గ్రామంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. తాగునీటి సరఫరాపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా విడుదలవుతున్న గోదావరి జలాలను సమర్థవంతంగా వినియోగించి ప్రజలకు నిరంతర తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన ప్రాంతాలకు ముందస్తుగా నీటి సరఫరా ప్రణాళికలు సిద్ధం చేసి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని భట్టి విక్రమార్క అన్నారు. జలవనరుల నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యానికి తావు ఇవ్వకుండా క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. ప్రజలకు నిరంతర తాగునీటి భద్రత కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడినా ముందస్తు ప్రణాళికలతో సమస్యలను అధిగమించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. జలాల ప్రవాహ పరిశీలన సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. తాగునీటి అవసరాలపై నిరంతర సమీక్ష నిర్వహిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు కొనసాగించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.

# కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్

- ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో కుటుంబ సభ్యుల సమక్షంలో ఆశీర్వాదం
- గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌కు మద్దతుగా మొక్క నాటిన కుటుంబ సభ్యులు
- జన్మదిన వేడుకలకు దూరంగా ఉన్న కేటీఆర్



**హైదరాబాద్, జూలై 24 (మన విశ్వం ):** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, శోభ దంపతులు ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో ఆయనను ఆశీర్వదించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కేటీఆర్ కుటుంబ సభ్యులతో కలిసి ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో మొక్కను నాటారు. మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ పిలుపు మేరకు గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌కు సంఘీభావం తెలుపుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఈ సందర్భంగా సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో కేటీఆర్ సతీమణి శైలిమ, కుమారుడు హిమాన్షు, కుమార్తె రియాన్షి, ఇతర కుటుంబ సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. కుటుంబ సభ్యుల సమక్షంలో కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు స్వీకరించి పెద్దల ఆశీస్సులు తీసుకున్నారు.

ఇదిలా ఉండగా, ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఉద్యమిస్తున్న యువతకు మద్దతుగా, వారిపై జరుగుతున్న చర్యలను నిరసిస్తూ ఈ ఏడాది తన జన్మదిన వేడుకలకు దూరంగా ఉండాలని కేటీఆర్ నిర్ణయించుకున్నారు. ఈ మేరకు వ్యక్తిగత వేడుకలు నిర్వహించకుండా ఉద్యమాలకు సంఘీభావం ప్రకటించారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద బీఆర్‌ఎస్‌వీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఆ సందర్భంగా నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేసినట్లు బీఆర్‌ఎస్ పేర్కొంది. కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని పలుచోట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రక్తదాన శిబిరాలు, మొక్కల నాటడం, పేదలకు ఆహార పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మధ్యాహ్న భోజనంలో నిర్లక్ష్యంపై చర్యలు

- మందిపల్లి పాఠశాల వంట ఏజెన్సీకి షోకాజ్ నోటీసు
- ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ ప్రియాంక ఆగ్రహం
- డ్రై డే, పంచాయతీ, ఓటరు జాబితాపై సమగ్ర పరిశీలన

**నారాయణపేట, జూలై 24 (మన విశ్వం ):** నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం మందిపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంలో నిర్దేశిత మెనూను పాటించకపోవడంపై జిల్లా కలెక్టర్ ప్రియాంక తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆకస్మికంగా పాఠశాలను తనిఖీ చేసిన ఆమె, ఆ రోజు మెనూ ప్రకారం వెజిటేబుల్ కూర, గుడ్డు, సాంబారు అందించాల్సి ఉండగా కేవలం గుడ్డు, సాంబారు మాత్రమే వడ్డించినట్లు గుర్తించారు. దీంతో సంబంధిత వంట ఏజెన్సీ నిర్వాహకులకు వెంటనే షోకాజ్ నోటీసు జారీ చేయాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులకు అందించే ఆహారంలో నిర్లక్ష్యం ఏమాత్రం సహించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నాణ్యమైన, పూర్తి మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి లోపాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాల సందర్శన సందర్భంగా నాలుగో తరగతి విద్యార్థులకు జరుగుతున్న గణిత బోధనను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులను బోర్డుపై కూడికలు, తీసివేతలు చేయించి వారి ప్రతిభను పరీక్షించి అభినందించారు. విద్యార్థుల్లో ప్రాథమిక నైపుణ్యాలు మరింత మెరుగుపడేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అనంతరం మందిపల్లి గ్రామంలో నిర్వహించిన



శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఇళ్లలో నీటి నిల్వలు, కుండీలు, తొట్టెలను తనిఖీ చేసి దోమల నివారణ చర్యలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహించాలని ఏఎన్ఎంలు, గ్రామస్తులకు సూచించారు. మందిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ జనన, మరణ, వివాహ నమోదులతో పాటు ఇతర రికార్డులను పరిశీలించారు. పంచాయతీ నిధుల వినియోగం, ఆస్తి పన్ను వసూళ్లు, ఆర్థిక వనరులపై ఆరా తీశారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పురోగతిని బీఎల్‌వోలతో సమీక్షించి, అర్హులైన ప్రతి ఓటరు పేరును జాబితాలో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తదుపరి ధన్వాడ తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, ధరణి పెండింగ్ దరఖాస్తులు, మీ సేవ దరఖాస్తులు, రిజిస్ట్రేషన్ ప్రక్రియను సమీక్షించారు. ప్రజలకు అందే సేవల్లో జాప్యం లేకుండా అన్ని దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. గ్రామ సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ ప్రియాంక సూచించారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు పత్రాల పంపిణీ



- అర్హులైన లబ్ధిదారులకు కలెక్టర్ చేతుల మీదుగా రశీదులు
- మావల, కేఆర్‌కే కాలనీల్లో ఇళ్ల కేటాయింపు
- ఆదిలాబాద్‌లో పంపిణీ కార్యక్రమం నిర్వహణ

**ఆదిలాబాద్, జూలై 24 (మన విశ్వం ):** ఆదిలాబాద్ పట్టణంలోని మావల, కేఆర్‌కే కాలనీల్లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు కేటాయించే ప్రక్రియలో భాగంగా శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఇళ్ల కేటాయింపు రశీదులను జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూషతో కలిసి 6 నుంచి 16వ వార్డుల పరిధిలో ఎంపికైన అర్హులైన లబ్ధిదారులకు కేటాయింపు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు నిజమైన అర్హులకు చేరేలా పారదర్శకంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహిస్తున్నామని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంకల్పం మేరకు ఇళ్లను అందించే దిశగా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. మావల, కేఆర్‌కే కాలనీల్లో కేటాయి ంచిన ఇళ్ల ద్వారా లబ్ధిదారులకు సురక్షితమైన, శాశ్వత నివాసం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు. ఇళ్ల కేటాయింపులో నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ అర్హత ప్రమాణాల ఆధారంగా ఎంపిక చేసిన కుటుంబాలకు రశీదులు అందజేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న గృహ సదుపాయంపై హర్షం వ్యక్తం చేశారు. స్వంత ఇల్లు కల నెరవేరుతున్న సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కేటాయింపు ప్రక్రియను అధికారులు సక్రమంగా నిర్వహి ంచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్, గృహనిర్మాణ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. లబ్ధిదారులకు అవసరమైన వివరాలను అధికారులు వివరించి తదుపరి ప్రక్రియపై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం గృహహీన కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో గృహ నిర్మాణ కార్యక్రమాలను కొనసాగిస్తోందని అధికారులు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం




- సెరిలింగంపల్లి వార్డులో కమిషనర్ విస్తృత పర్యటన
- స్థానిక సమస్యలపై ప్రజలతో ప్రత్యక్షంగా చర్చ
- అధికారులకు ప్రాధాన్యంగా పరిష్కరించాలని ఆదేశాలు

**హైదరాబాద్, జూలై 24 (మన విశ్వం ):** ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించాలనే లక్ష్యంతో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చేపట్టిన "రోజుకు ఒక వార్డు" కార్యక్రమంలో భాగంగా కమిషనర్ శుక్రవారం సెరిలింగంపల్లి జోన్‌లోని సెరిలింగంపల్లి వార్డును సందర్శిం చారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్, వివిధ శాఖల అధికారులు పాల్గొ న్నారు. వార్డులోని డోయెన్స్ టౌన్‌షిప్ సంక్షేమ సంఘం ప్రతినిధులతో సమావేశమైన కమి షనర్ స్థానికంగా ఉన్న పౌర సమస్యలపై నేరుగా ప్రజల అభిప్రాయాలను తెలుసు కున్నారు. సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

పర్యటన సందర్భంగా డ్రైనేజీ వ్యవస్థ, నాలాల అభివృద్ధి, చెరువుల పునరుద్ధరణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. వర్షాకాలంలో నీటి నిల్వలు, మురుగునీటి పారుదల సమస్యలు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. నాలాల శుభ్రత, చెరువుల పరిరక్షణ పనులను వేగవంతం చేసి నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వార్డులో సిమెంట్ కాంక్రీట్ రహదారుల నిర్మాణం, పార్కుల అభివృద్ధి, వీధిదీపాల ఏర్పాటు, చెట్ల కొమ్మల తొలగింపు వంటి అంశాలను కూడా కమిషనర్ సమీక్షించారు. ప్రజలకు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. దెబ్బతిన్న రహదారులను మరమ్మతు చేయడం, పార్కుల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించడం, రాత్రివేళల్లో వెలుతురు సమస్యలు లేకుండా వీధిదీపాలను సక్రమంగా నిర్వహించాలని అధికారులకు తెలిపారు.

వర్షపు నీటి సంరక్షణ కోసం ఇంకుడు గుంతల ఏర్పాటు, ట్రాఫిక్ నిర్వహణ, సీసీ కెమెరాల ఏర్పాటు, అక్రమ నిర్మాణాలపై చర్యలు వంటి అంశాలు కూడా సమావేశంలో ప్రాధాన్యంగా చర్చకు వచ్చాయి.

నగరాభివృద్ధికి భంగం కలిగించే అక్రమ నిర్మాణాలను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ట్రాఫిక్ రద్దీ తగ్గించే చర్యలతో పాటు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని అవసరమైన ప్రాంతాల్లో నిఘా కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. దోమల నివారణ చర్యలు, మార్కెట్లలో వ్యర్థాల నిర్వహణ, పారిశుధ్య నిర్వహణపై కూడా కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించారు. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు నిరంతర ఫాగింగ్, యాంటీ లార్వా కార్యక్రమాలు చేపట్టాలని, మార్కెట్ ప్రాంతాల్లో చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి పరిశుభ్రతను కాపాడాలని సంబంధిత శాఖలకు సూచించారు. ప్రజారోగ్యానికి సంబంధించిన అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. వార్డు పర్యటనలో గుర్తించిన అన్ని సమస్యలను అత్యంత ప్రాధాన్యంతో పరిష్కరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయం పెంచి పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని, అమలైన పనులపై కాలానుగుణంగా నివేదికలు సమర్పించాలని సూచించారు. "రోజుకు ఒక వార్డు" కార్యక్రమం ద్వారా ప్రతి వార్డులో ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వేగంగా పరిష్కరించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో పలు విభాగాల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాఠశాల అల్పాహార పథకానికి సీఎస్ఆర్ నిధులు

- దివీస్, అరబిందో ఫార్మా నుంచి రూ.22.18 కోట్ల విరాళం
- ముఖ్యమంత్రి సమక్షంలో హరే కృష్ణ ఫౌండేషన్‌కు చెక్కుల అందజేత
- రైతులకు తోడ్పాటుతో పథకం అమలుపై ప్రభుత్వ దృష్టి



**హైదరాబాద్, జూలై 24 (మన విశ్వం ):** రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న అల్పాహార పథకానికి దివీస్ లేబొరేటరీస్, అరబిందో ఫార్మా సంస్థలు తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల కింద రూ.22.18 కోట్ల విరాళాన్ని అందించాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఎంసీఆర్ మానవ వనరుల అభివృద్ధి సంస్థలోని బోధి పెవిలియన్‌లో జరిగిన కార్యక్రమంలో హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్‌కు ఈ నిధులకు సంబంధించిన చెక్కులను అందజేశారు. దివీస్ లేబొరేటరీస్ సంస్థ రూ.12.18 కోట్ల చెక్కును, అరబిందో ఫార్మా సంస్థ రూ.10 కోట్ల చెక్కును హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధులకు అందజేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించేందుకు ఈ నిధులు వినియోగించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సామాజిక బాధ్యతలో భాగంగా ముందుకు వచ్చిన ఇరు సంస్థలను ముఖ్యమంత్రి అభినందించారు. హరే కృష్ణ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన కేంద్రీకృత వంటశాలల పరిసర ప్రాంతాల రైతులకు కూడా ఈ పథకం ద్వారా ప్రయోజనం కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. వంటశాలలకు అవసరమైన కూరగాయలు, బియ్యం, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేసే విధానాన్ని ప్రోత్సహించాలని భావిస్తున్నట్లు చెప్పారు. దీనివల్ల రైతులకు మెరుగైన ఆదాయం లభించడంతో పాటు సేంద్రీయ వ్యవసాయాన్ని కూడా ప్రోత్సహించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి పంటల మార్పిడి విధానాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ చర్యల ద్వారా వ్యవసాయ వ్యయాలు తగ్గి రైతుల ఆదాయం పెరగడమే కాకుండా విద్యార్థులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించే అవకాశం కలుగుతుందని వివరించారు.

రాష్ట్రంలో విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అల్పాహార పథకం ద్వారా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి మెరుగుపడడంతో పాటు పాఠశాలల్లో హాజరు శాతం, విద్యా ఫలితాలు కూడా మెరుగవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యంతో విద్యార్థుల సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తరి ంచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కె. రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి ఎన్. శ్రీధర్, హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ అధ్యక్షుడు సత్య గౌర చంద్ర దాస్, దివీస్ లేబొరేటరీస్ ఉపాధ్యక్షుడు మధుబాబు, అరబిందో ఫార్మా మేనేజింగ్ డైరెక్టర్ నిత్యానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించేందుకు ప్రభుత్వం చేపడ ుతున్న కార్యక్రమాలకు ఇలాంటి భాగస్వామ్యాలు మరింత బలం చేకూరుస్తాయని ఈ సందర్భంగా అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

# డిజిటల్ ప్రకటనల కేంద్రాలుగా మీ సేవ కేంద్రాలు

- చిన్న వ్యాపారాలకు కొత్త ఊతం
- మెటా సహకారంతో రాష్ట్ర
- ప్రభుత్వ వినూత్న కార్యక్రమం
- హైదరాబాద్‌లో మీ సేవ నిర్వాహకులకు ప్రత్యేక శిక్షణ




**హైదరాబాద్, జూలై 24 (మన విశ్వం ):** తెలంగాణ ప్రభుత్వం ఎలక్ట్రానిక్ సేవల పంపిణీ విభాగం ఆధ్వర్యంలో, మెటా సంస్థ సహకారంతో మీ సేవ కేంద్రాలను డిజిటల్ ప్రకటనల కేంద్రాలుగా అభివృద్ధి చేసే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని చిన్న, సూక్ష్మ వ్యాపారులు తక్కువ వ్యయంతో డిజిటల్ ప్రకటనలు రూపొందించి తమ వ్యాపారాన్ని విస్తరించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌లో క్యూర్ పరిధికి చెందిన 150 మందికి పైగా మీ సేవ గ్రామ స్థాయి వ్యాపారవేత్తలకు ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. ప్రకటనల రూపకల్పన, ప్రచార అంశాల తయారీ, లక్ష్య వినియోగదారుల ఎంపిక, డిజిటల్ ప్రచార నిర్వహణ వంటి అంశాలపై వారికి ప్రాయోగిక శిక్షణ అందించారు. ఈ సేవల ద్వారా మీ సేవ నిర్వాహకులకు అదనపు ఉపాధి అవకాశాలు కూడా లభించనున్నాయని అధికారులు తెలిపారు. కిరాణా దుకాణాలు, పండ్ల దుకాణాలు, మిఠాయి దుకాణాలు, హోటళ్లు, ఔషధ దుకాణాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, క్షౌరశాలలు, మెకా నిక్‌లు, విద్యుత్ కార్మికులు, ప్లంబర్లు, కొత్త సంస్థలు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, పెద్ద వ్యాపార సంస్థలు తమకు సమీపంలోని మీ సేవ కేంద్రాన్ని సంప్రదించి వృత్తిపరమైన డిజిటల్ ప్రకటనలు రూపొందించుకునే అవకాశం కల్పించారు. మెటా వేదికలపై ప్రకటనలను ప్రచురించేందుకు అవసరమైన పూర్తి సహాయాన్ని మీ సేవ నిర్వాహకులు అందించనున్నారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ సేవల పంపిణీ విభాగం కమిషనర్ టి. రవికిరణ్ మాట్లాడుతూ, సాంకేతికత ద్వారా వ్యాపారవేత్తలను మరింత శక్తివంతం చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి ఈ కార్యక్రమం నిదర్శనమని అన్నారు. మెటా డిజిటల్ ప్రకటనల నైపుణ్యాన్ని, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న మీ సేవ కేంద్రాల విస్తృత నెట్‌వర్క్‌ను సమన్వయం చేయడం ద్వారా గ్రామీణ ప్రాంతాల చిన్న వ్యాపారులకు కూడా ఆధునిక డిజిటల్ మార్కెటింగ్ సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

వ్యాపారులకు ప్రకటనల రూపకల్పన నుంచి ప్రచారం వరకు అన్ని దశల్లో మీ సేవ నిర్వాహకులు మార్గనిర్దేశం చేయన ున్నారని అధికారులు తెలిపారు. సరైన వినియోగదారులను లక్ష్యంగా చేసుకుని ప్రచారం నిర్వహించడం ద్వారా వ్యాపార సంస్థలకు మరింత గుర్తింపు లభించి వినియోగదారుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. సమాచార సాంకేతిక, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో చేపట్టిన ఈ కార్యక్రమంతో మీ సేవ కేంద్రాల పాత్ర పౌర సేవలకు మాత్రమే పరిమితం కాకుండా డిజిటల్ వ్యాపార సేవల కేంద్రాలుగా కూడా విస్తరిస్తోందని అధికారులు తెలిపారు. చిన్న, మధ్యతరహా వ్యాపారాల అభివృద్ధికి తోడ్పాటు అందించడంతో పాటు మీ సేవ నిర్వాహకులకు అదనపు ఆదాయ అవకాశాలు కల్పిస్తూ తెలంగాణ డిజిటల్ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా ఈ కార్యక్రమం కీలక అడుగుగా నిలుస్తుందని వెల్లడించారు.

# బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్నే ప్రజలు కోరుకుంటున్నారు

- షాద్‌నగర్‌లో బీజేపీ కార్యవర్గ సమావేశం
- బీఆర్ఎస్, కాంగ్రెస్‌పై ఎన్. రామచందర్ రావు విమర్శలు
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ఆందోళన



**షాద్‌నగర్, జూలై 24 (మన విశ్వం ):** షాద్‌నగర్‌లో నిర్వహించిన రంగారెడ్డి గ్రామీణ జిల్లా బీజేపీ కార్యవర్గ సమావేశంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు పాల్గొని పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగి ంచారు. తెలంగాణ యువతను పదేపదే మోసం చేసిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు యువజన సంక్షేమం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వాల హయాంలో ప్రశ్నాపత్రాల లీకేజీలు చోటుచేసుకున్నాయని, ఇప్పుడు అదే పార్టీలు విద్యార్థులకు నీతులు చెప్పడం విడ్డూరమని వ్యాఖ్యానించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు తెలంగాణ యువతను తీవ్రంగా నష్టపరిచాయని ఎన్. రామచందర్ రావు ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ వర్గాలకు చెందిన 20 లక్షల మందికి పైగా విద్యార్థులు, పట్టభద్రులు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కారణంగా విద్యార్హత ధ్రువపత్రాలు, పూర్తి చేసిన ధ్రువీకరణ పత్రాలు పొందలేకపోతున్నారని పేర్కొన్నారు. దీంతో వారు ఉన్నత విద్యను కొనసాగించలేక, ఉద్యోగ అవకాశాలను కూడా కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు రూ.6,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను మిగిల్చి వెళ్లిందని, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆ బకాయిలు దాదాపు రూ.12,000 కోట్లకు చేరుకున్నాయని ఎన్. రామచందర్ రావు ఆరోపించారు. యువజన సంక్షేమం విషయంలో ఈ రెండు పార్టీల అసలు వైఖరి ఇదేనని, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టిన పార్టీలే ఇప్పుడు యువతకు రక్షకులమని చెప్పుకోవడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని విమర్శించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పార్టీ కార్యకర్తలు చురుకుగా పాల్గొని అంకితభావంతో పనిచేయాలని ఎన్. రామచందర్ రావు పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించాలని సూచించారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి బీజేపీ ప్రత్యామ్నాయంగా నిలవాలని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పాలనతో తెలంగాణ ప్రజలు విసిగిపోయారని ఎన్. రామచందర్ రావు వ్యాఖ్యానించారు. అభివృద్ధి, జవాబుదారీతనం, సుపరిపాలన అందించే బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్నే రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్‌తో పాటు రంగారెడ్డి జిల్లాకు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ సంస్థాగత బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమావేశంలో చర్చించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# ఈసీఐఎల్‌లో కిసాన్ ఫ్యాషన్ మాల్ ప్రారంభం

- ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎన్. రామచందర్ రావు
- ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త హాజరు
- ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని ఆకాంక్ష



**హైదరాబాద్, జూలై 24 (మన విశ్వం ):** హైదరాబాద్‌లోని ఈసీఐఎల్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన కిసాన్ ఫ్యాషన్ మాల్‌ను బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు, ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాల్ యాజమాన్యం ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వ్యాపార సంస్థకు శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపార రంగంలో కొత్త సంస్థలు ఏర్పడటం స్థానిక ఆర్థికాభివృద్ధికి దోహదపడ ుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్. రామచందర్ రావు మాట్లాడుతూ కిసాన్ ఫ్యాషన్ మాల్ ప్రజల విశ్వాసాన్ని సంపాదిస్తూ విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. నాణ్యమైన ఉత్పత్తులు, మెరుగైన సేవలు, వినియోగదారుల సంతృప్తిని ప్రధాన లక్ష్యంగా చేసుకుని సంస్థ పనిచేయాలని సూచించారు. వ్యాపారంలో నిబద్ధత, పారదర్శకత, నాణ్యత ఉంటే ప్రజల ఆదరణ స్వయంగా లభిస్తుందని అన్నారు. వ్యాపార రంగం అభివృద్ధి చెందడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని రామచందర్ రావు తెలిపారు. కొత్త వ్యాపార సంస్థలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చడమే కాకుండా స్థానిక వాణిజ్య కార్యకలాపాలకు కూడా ఊతమిస్తాయని పేర్కొన్నారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సేవలు అందించే సంస్థలు దీర్ఘకాలిక విజయాన్ని సాధిస్తాయని అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త మాట్లాడుతూ వ్యాపార సంస్థలు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా సేవలందించాలని సూచించారు. నాణ్యతతో కూడిన వస్తువులు, సరసమైన ధరలు, వినియోగదారులకు అనుకూలమైన సేవలు అందించడం ద్వారా మంచి గుర్తింపు పొందవచ్చని అన్నారు. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంస్థ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కిసాన్ ఫ్యాషన్ మాల్ బృందానికి ఎన్. రామచందర్ రావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. సంస్థ నిరంతరం అభివృద్ధి చెందుతూ వినియోగదారుల విశ్వాసాన్ని గెలుచుకోవాలని ఆకాంక్షించారు. వ్యాపార రంగంలో సరికొత్త ప్రమాణాలు నెలకొల్పేలా సంస్థ సేవలందించాలని సూచించారు. ప్రారం భోత్సవ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, మాల్ యాజమాన్య ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. కొత్త సంస్థ విజయవంతంగా అభివృద్ధి చెంది ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని హాజరైన వారు ఆకాంక్షించారు. కార్యక్రమం అనంతరం మాల్‌ను సందర్శించిన ఎన్. రామచందర్ రావు, ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

# ధర్నా చౌక్‌కు పటాన్‌చెరు నుంచి భారీ ర్యాలీ

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో యువత కదలిక
- విద్యార్థుల పోరాటానికి బీఆర్ఎస్ మద్దతు
- కేంద్ర ప్రభుత్వంపై ఎమ్మెల్యే విమర్శలు



**హైదరాబాద్, జూలై 24 (మన విశ్వం ):** దేశ రాజధాని ఢిల్లీలో విద్యార్థులు, యువత చేపడుతున్న నిరసనలకు మద్దతుగా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమానికి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ నుంచి ద్విచక్ర వాహనాలు, 300కు పైగా కార్లతో వందలాది మంది విద్యార్థులు, యువకులు ధర్నా చౌక్‌కు బయలుదేరారు. ఎమ్మెల్యే జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందని ఆరోపించారు. తమ భవిష్యత్తు కోసం పోరాటం చేస్తున్న విద్యార్థులపై దమనకాండ కొనసాగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లకు భారత రాష్ట్ర సమితి సంపూర్ణ మద్దతు ఇస్తుందని, వారి హక్కుల కోసం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

గత 12 సంవత్సరాల ఎన్డీఏ ప్రభుత్వ పాలనలో 158 పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని గూడెం మహిపాల్ రెడ్డి ఆరోపించారు. నీట్ వంటి జాతీయ స్థాయి పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ కావడం వల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని అన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పనితీరులో పారదర్శకత లోపించిందని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రశ్నాపత్రాల లీకేజీలపై న్యాయం చేయాలని కోరుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు శాంతియుతంగా నిరసన చేపడుతుంటే వారిపై లాఠీచార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగించడం దురదృష్టకరమని గూడెం మహిపాల్ రెడ్డి ఆరోపించారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రశ్నించడం నేరంగా మారిందా అని ప్రశ్నించారు. విద్యార్థుల గొంతు నొక్కే చర్యలను బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని పేర్కొన్నారు.విద్యార్థుల సమస్యలను రాజకీయాలకు అతీతంగా పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలని ఆయన కోరారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో రాజీ పడకుండా వారి నమ్మకాన్ని నిలబెట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త ఆదర్శ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువత, విద్యార్థి విభాగం కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ధర్నా చౌక్‌కు చేరుకున్న అనంతరం విద్యార్థుల డిమాండ్లకు మద్దతుగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం పోరాటాన్ని కొనసాగిస్తామని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.

# విదాశాఖ మతి ధరేద పధాన్ ను వెటనే బరరఫ్ చేయాలి!

- బీజేపీ పభుత లో విదారులకు పతీ పరీక్షలో అనాయమే? విదారులపై లాఠీ చార్ ఖడిసునా!
- మారపెలి కాతి కుమార్‌బి ఎస్ ఎస్ అధక్షులు.



**శాయపేట, జులై 24 ( మన విశ) :** నీటి పేపర్ లీకేజ్ నిరసనగా జతర్ మతర్ వద రాలీ చేసున విదారులపై పోలీసులు చేసిన లాఠీ చార్ ఖడిచిన బహుజన సక్షేమ సఘ . శుకవార శాయపేట మడల కేదలో బహుజన సక్షేమ సఘ ఆధరలో శాతియుత రాలీ చేసునటువటి నీట్ విదారులపై చేసిన లాఠీ చార్ నీ ఖడిసూ ధరా నిరహిచద జరిగిది.
ఈ సదరగా బహుజన సక్షేమ సఘ బిఎస్ఎస్ వవసాపక అధక్షులు మారపలి కాతి కుమార్ మాటాడుతూ, కేద విదాశాఖ మతి ధరేద పధాన్ వెటనే రాజీనామా చేయాలని డిమాడ్ చేశారు. నీట్ విదారుల జీవితాలతో చెలగాటమాడుతూ పేపర్ లీకేజీలు చేసిన ధరేద పధాన్ ను పభుత నుడి బరరఫ్ చేయాలని అనారు. బిజెపి పభుత విదారులతోని మరియు రైతులతోని ఈ దేశలో ఉనటువటి మెజారీ పజల సమసలు పటిచుకోకుడా నియతత ధోరణితో వవహరిసుదని వాపోయారు. ఈ దేశమతా విదారుల పక్షాన నిలబడితే బిజెపి పభుత మాత రాజకీయాలు చేసూ పబ గడుపుతుదని తెలిపారు. విదారులే ఈ దేశానికి భవిషతు అని, విదారులు లేని ఈ దేశ అభివదికి ఆమడ దూరలో ఉటుదని అనారు. బిజెపి పభుత పజా సమసలు పటిచుకోవడ మరిపోయిదని, సొత లాభాల కోస, దేశ భవిషతును నాశన చేయద లక్షగా పరిపాలిసుదని తెలిపారు. శాతియుత పజాసామబదగా చేసునటువటి రాలీని వారి డిమాడను నెరవేరడలో పభుత విఫలమైదని అనారు. ఈ కారకమలో బహుజన సక్షేమ సఘ దీూా ఉమడి వరగల్ జిలా అధక్షులు మొగ సుమన్, హనుమకొడ జిలా పధాన కారదరి మారేపలి విజయ్ కుమార్, శాయపేట మడల అధక్షులు మారపలి సుధాకర్, నాయకులు అలి అరున్ తదితరులు పాలొనారు.

# విద్యలో జిల్లాను ముందుకు తీసుకెళ్లాలి

- ఉపాధ్యాయుల నిబద్ధతతోనే మెరుగైన ఫలితాలు
- శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచన
- గద్వాలలో శిక్షణ శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్



**గద్వాల, జూలై 24 (మన విశ్వం ):** ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేస్తేనే విద్యలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని, జిల్లాను విద్యారంగంలో ముందంజలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గద్వాలలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న సమీకృత ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన సందర్శించి ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. ఉపాధ్యాయులు వివిధ శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని తమ బోధనా నైపుణ్యాలను మరింత మెరుగుపరచుకోవాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన సాగిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక పునశ్చరణ తరగతులు నిర్వహించాలని, ప్రతి తరగతిలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండి ఒకరు బోధిస్తే మరొకరు విద్యార్థుల అభ్యాసాన్ని పరిశీలించే విధానం అమలు చేయాలని సూచించారు.ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థుల్లో ఆంగ్ల భాషా నైపుణ్యాలను పెంపొందించేలా బోధన సాగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. దీనివల్ల భవిష్యత్తులో వారు వివిధ పోటీ పరీక్షల్లో మెరుగైన ప్రతిభ కనబర్చేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. కృత్రిమ మేధ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా బోధనలో వినియోగించి విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. గత ఏడాది కూడా ఇదే తరహా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని గుర్తుచేసిన కలెక్టర్, వాటి ద్వారా నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో ఎంతవరకు అమలు చేస్తున్నామో ప్రతి ఉపాధ్యాయుడు స్వయంగా సమీక్షించుకోవాలని అన్నారు. విద్యార్థులు బట్టీ విధానానికి పరిమితం కాకుండా పాఠ్యాంశాలను అర్థం చేసుకుంటూ నేర్చుకునేలా బోధించాలన్నారు. అలా చేస్తే ఎక్కువ కాలం విషయాలను గుర్తుంచుకుని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించగలరని పేర్కొన్నారు.నాణ్యమైన బోధనతో పాటు విద్యార్థుల అభ్యాస స్థాయిని నిరంతరం అంచనా వేస్తూ అవసరమైన మార్పులు తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. శిక్షణలో నేర్చుకున్న పద్ధతులను తరగతి గదిలో అమలు చేయడం ద్వారా విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధే ఉపాధ్యాయుల ప్రధాన లక్ష్యంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి మైఖేల్, శిక్షకులు గోపాల్, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, శ్రీదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుకా దేవి తదితరులు పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా నాణ్యతను మరింత పెంచేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు
చేపడుతోందని అధికారులు తెలిపారు.

# విద్యార్థులపై లాఠీచార్జ్ ఖండనీయం: దాస్యం వినయ్ భాస్కర్

- నీట్ వ్యవహారంలో ప్రభుత్వాలపై విమర్శలు
- విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమంటూ ఆగ్రహం
- కాకతీయ విశ్వవిద్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం




**హనుమకొండ, జూలై 24 (మన విశ్వం ):** ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ పరీక్షా పత్రం లీకేజీ వ్యవహారంపై నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఖండించారు. కాకతీయ విశ్వవిద్యాలయంలోని జాఫర్ నిజాం హాల్‌లో ఉమ్మడి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల ప్రతినిధులు నీట్ పరీక్ష నిర్వహణ, పరీక్షా పత్రం లీకేజీ, విద్యార్థుల సమస్యలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. సమావేశంలో మాట్లాడిన దాస్యం వినయ్ భాస్కర్, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు వారిపై బలప్రయోగానికి పాల్పడడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. నిరసన తెలిపే ప్రజాస్వామ్య హక్కును కాలరాయడం సరికాదని అన్నారు. విద్యార్థులు తమ భవిష్యత్తుకు సంబంధించిన అంశాలపై ఆందోళన వ్యక్తం చేస్తుంటే వారితో చర్చించి సమస్యలకు పరిష్కారం చూపాల్సిందిపోయి లాఠీచార్జ్ చేయడం ఆందోళన కలిగించే విషయమని పేర్కొన్నారు.నీట్ పరీక్షా పత్రం లీకేజీ వ్యవహారంతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని దాస్యం వినయ్ భాస్కర్ ఆరోపించారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, విశ్వసనీయతను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. అలాంటి పరిస్థితుల్లో పరీక్షల నిర్వహణలో లోపాలు చోటుచేసుకోవడం వల్ల విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆందోళనలను ప్రభుత్వం సానుకూలంగా పరిగణించాలని సూచించారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం కారణంగా పలువురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని దాస్యం వినయ్ భాస్కర్ ఆరోపించారు. అలాంటి ఘటనల నేపథ్యంలో విద్యార్థుల కుటుంబాలకు జరిగిన అన్యాయంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణలో జరిగిన లోపాలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు అమలు చేయాలని అన్నారు.విద్యార్థుల భవిష్యత్తు దేశ భవిష్యత్తుతో ముడిపడి ఉందని, అందువల్ల విద్యా వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెంచే విధంగా ప్రభుత్వాలు వ్యవహరించాలని దాస్యం వినయ్ భాస్కర్ పేర్కొన్నారు. విద్యార్థుల ఆందోళనలను అణచివేయడం కంటే వారి సమస్యలను వినిపించి పరిష్కరించడం ప్రజాస్వామ్య ప్రభుత్వాల బాధ్యత అని వ్యాఖ్యానించారు. విద్యా రంగంలో సంస్కరణలు చేపట్టి పరీక్షల నిర్వహణను మరింత పారదర్శకంగా చేయాల్సిన అవసరం ఉందన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ప్రతినిధులతో పాటు పలు విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు. నీట్ పరీక్షా విధానం, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యా రంగంలో చేపట్టాల్సిన మార్పులపై సమావేశంలో చర్చించారు. విద్యార్థుల హక్కులను పరిరక్షించేందుకు పోరాటాన్ని కొనసాగిస్తామని విద్యార్థి సంఘాల నాయకులు ఈ సందర్భంగా తెలిపారు.

# పిత్తులు తగ్గడానికి ఇంటి చిట్కాలు, మన పెరట్లో ఉండే బూడిద గుమ్మడికాయ చాలు!



మన జీవనశైలి మారేకొద్దీ మనం తినే ఆహారపు అలవాట్లు మన పొట్ట ఆరోగ్యంపై నేరుగా ప్రభావం చూపుతాయి. కడుపులో గ్యాస్ నిండిపోవడం, పిత్తులు రావడం అనేది కేవలం శారీరక రుగ్మత మాత్రమే కాదు నలుగురిలో ఉన్నప్పుడు అకస్మాత్తుగా ఎదురయ్యే ఒకపెద్ద ఆత్మాభిమాన సమస్య. ఈ ఇబ్బందికర పరిస్థితి నుంచి బయటకు రావడానికి కెమికల్స్‌తో కూడిన సిరప్‌లు లేదా మాత్రలు వాడటం తాత్కాలిక పరిష్కారం మాత్రమే కానీ శాశ్వతం కాదు. కాబట్టి మన వంటింట్లో సులభంగా అందుబాటులో ఉండే బూడిద గుమ్మడికాయ ఈ సమస్యకు చెక్‌పాయింట్‌లా పనిచేస్తుంది. పొట్టలో పేరుకుపోయిన యాసిడ్లను సమతుల్యం చేస్తూ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.మన నిత్య జీవితంలో చాలా మంది బయటకు చెప్పడానికి ఇబ్బందపడే తీవ్రమైన సమస్యల్లో కడుపులో గ్యాస్ ఏర్పడటం, పిత్తులు రావడం ఒకటి. సమయానికి ఆహారం తీసుకోకపోవడం, జంక్ ఫుడ్స్ తినడం, తగినంత శారీరక శ్రమ లేకపోవడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. ఈ సమస్య వచ్చినప్పుడు పొట్ట ఉబ్బరంగా మారడమే కాకుండా నలుగురిలోకి వెళ్లినప్పుడు చాలా అసౌకర్యంగా, సంకోచంగా అనిపిస్తుంది. అయితే దీని కోసం ఎన్నో రకాల మందులు వాడి విసిగిపోయిన వారికి మన ప్రకృతి అందించిన ఒక అద్భుతమైన సహజ ఔషధం బూడిద గుమ్మడికాయ.పురాతన ఆయుర్వేదం నుంచి నేటి ఆధునిక పోషకాహార నిపుణుల వరకు అందరూ బూడిద గుమ్మడి జ్యూస్‌ని ఒక గొప్ప దివ్యౌషధంగా సిఫార్సు చేస్తూనే ఉన్నారు. ఇదే విషయాన్ని అధ్యయనం సైతం పేర్కొంది. ఈ జ్యూస్ తాగడం వల్ల కడుపులోని వ్యర్థాలు తొలగిపోవడమే కాకుండా గ్యాస్ తయారయ్యే ప్రక్రియ పూర్తిగా అదుపులోకి వస్తుంది. ఇది శరీరాన్ని చల్లబరిచి జీర్ణవ్యవస్థను సమర్థవంతంగా పునరుద్ధరించడంలో అద్భుతంగా తోడ్పడుతుంది. అందుకే ఈ సహజ సిద్ధమైన గుమ్మడికాయతో పిత్తులు, గ్యాస్ సమస్యల నుంచి శాశ్వతంగా ఉపశమనం పొందవచ్చో వివరంగా తెలుసుకుందాం..మన జీర్ణవ్యవస్థలో సరిగ్గా అరగని ఆహారం కుళ్లిపోవడం వల్ల కడుపులో అధికంగా దుర్వాసనతో కూడిన గ్యాస్, పిత్తులు ఏర్పడుతాయి. బూడిద గుమ్మడికాయలో ఉండే ఫైబర్ పేగుల కదలికలను మెరుగుపరిచి ఆహారం త్వరగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. ఇది కడుపులోని వ్యర్థాలను, టాక్సిన్లను బయటకు పంపి గ్యాస్ మళ్లీ మళ్లీ ఊరకుండా అడ్డుకుంటుంది.దీనిలోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు పేగుల్లో పేరుకుపోయిన పాత వ్యర్థాలను శుభ్రం చేసి పిత్తుల సమస్యను సమూలంగా తగ్గిస్తాయి. క్రమం తప్పకుండా బూడిద గుమ్మడికాయ జ్యూస్ తీసుకోవడం వల్ల కడుపు తేలికగా మారి పొట్ట ఉబ్బరం, తిమ్మిరి వంటివి త్వరగా తగ్గుతాయి.బూడిద గుమ్మడికాయకు సహజంగానే శరీరాన్ని చల్లబరిచే, కడుపులోని వేడిని తగ్గించే మంచి గుణం ఉంటుంది. కడుపులో యాసిడ్ స్థాయిలు పెరిగినప్పుడు జీర్ణక్రియ మందగించి కడుపు ఉబ్బరంగా మారి ఎక్కువ గ్యాస్ ఉత్పత్తవుతుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల ఇది సహజ యాంటాసిడ్‌లా పనిచేసి కడుపులోని జూఎ స్థాయిలను వెంటనే సమతుల్యం చేస్తుంది.యాసిడ్ రిఫ్లక్స్, గుండెల్లో మంట వంటి సమస్యలు తగ్గడంతో పాటు ఆహారం సక్రమంగా అరిగిపోయి పిత్తుల ఉత్పత్తి తగ్గుతుంది. పొట్టలోని మంటను తగ్గించి జీర్ణకోశ గోడలను ఆరోగ్యంగా ఉంచడానికి బూడిద గుమ్మడికాయ జ్యూస్ అద్భుతమైన ఔషధంగా పనిచేస్తుంది.
పిత్తులు అధికంగా రావడానికి, దుర్వాసన కలగడానికి అతిముఖ్యమైన ప్రధాన కారణాల్లో మలబద్ధకం ఒకటి. బూడిద గుమ్మడికాయ జ్యూస్‌లో సుమారు 96 శాతం నీరు ఉండటం వల్ల ఇది పేగుల్లో తేమను నిలిపి ఉంచి మలన్నా పల్చగా చేస్తుంది. మలబద్ధకం తగ్గడం వల్ల పేగుల్లో మలం నిల్వ ఉండకుండా సులువుగా బయటకు వెళ్లిపోతుంది.
దీనివల్ల గ్యాస్ పట్టే అవకాశం ఉండదు. ఇందులోని ప్రీబయోటిక్స్ పొట్టలో మంచి బ్యాక్టీరియాను పెంచి జీర్ణవ్యవస్థకు అవసరమైన సహజ వాతావరణాన్ని అందిస్తాయి. రోజువారీగా దీని వినియోగం వల్ల పేగుల ఆరోగ్యంతో పాటు జీర్ణక్రియ తీరు మెరుగుపడి పిత్తుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

# బాడీలో పెరిగిన కొలెస్ట్రాల్ తగ్గేందుకు ప్రతి రోజు తినాల్సిన ఏకైక పండు, పరిశోధన ప్రకారం ఏం తినాలో తెలుసా?



నేటి బిజీ లైఫ్‌స్టైల్, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు కారణంగా చాలా మంది చెడు కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగితే గుండెపోటు, స్ట్రోక్ వంటి ప్రాణాంతక సమస్యల ముప్పు పెరుగుతుంది. అయితే, కొన్ని లైఫ్‌స్టైల్ మార్పులతో పాటు సరైన ఆహారం తీసుకుంటే కొలెస్ట్రాల్ ముప్పు తగ్గుతుంది. లేటెస్ట్ రీసెర్చ్ ప్రకారం ఒక పండు తినడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గాయని పరిశోధకులు కనుగొన్నారు.
ఈ రోజుల్లో చాలా మంది చెడు కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. బాడీలో చెడు కొలెస్ట్రాల్ ఎక్కువైతే గుండెపోటు, స్ట్రోక్ వంటి ప్రమాదాల ముప్పు పెరుగుతుంది. అందుకే చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించుకోవాలి. చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించుకోవడం తినే ఆహారం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పరిశోధనలు వెల్లడించిన వివరాల ప్రకారం శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపర్చడానికి ప్రతిరోజూ తినాల్సిన ఆ ఏకైక పండు అవకాడో. జర్నల్ ఆఫ్ క్లినికల్ లిపిడాలజీప్రచురితమైన 'హాబిచువల్ డైట్ అండ్ అవకాడో ట్రయల్' అధ్యయనం ప్రకారం.. ప్రతిరోజూ ఒక అవకాడో తినడం వల్ల రక్తంలో చెడు కొలెస్ట్రాల్ ప్రమాదకర స్థాయిలు తగ్గుతాయని తేలింది.అధిక బరువు ఉన్నవారిపై 6 నెలల పాటు నిర్వహించిన ఈ పరిశోధనలో, సాధారణ ఆహారం తిన్నవారితో పోలిస్తే రోజూ అవకాడో తిన్నవారి రక్తంలో చెడు కొలెస్ట్రాల్ కణాలు గణనీయంగా తగ్గినట్లు గుర్తించారు. ఈ రీసెర్చ్‌లో అధిక బరువు ఉన్నవారిని రెండు గ్రూపులుగా విభజించారు. ఒక గ్రూపు ఆరు నెలల పాటు ప్రతిరోజూ ఒక అవకాడోను తినగా, రెండో గ్రూపు వారి సాధారణ ఆహారాన్ని కొనసాగించింది. అధ్యయనం ముగింపులో ప్రతిరోజూ అవకాడో తిన్నవారి రక్తంలో ూణూ కణాలు తక్కువగా ఉన్నాయని పరిశోధకులు కనుగొన్నారు.

# రాత్రి భోజనం తరువాత పండ్లను తినవచ్చా.. ఏయే సమస్యలు ఉన్నవారు తినకూడదు..?

పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని అందరికీ తెలిసిందే. అయితే వాటిని ఎప్పుడు తింటున్నామనేదీ అంతే ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా రాత్రి భోజనం చేసిన వెంటనే పండ్లు తినే అలవాటు కొందరిలో జీర్ణ సమస్యలకు దారితీస్తుందని సూచిస్తున్నారు. ఇది ప్రతి ఒక్కరిలో ఒకేలా ఉండకపోయినా, సున్నితమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారు ఈ విషయాన్ని తప్పకుండా గమనించాలని నిపుణులు పేర్కొంటున్నారు. రాత్రి భోజనం చేసిన వెంటనే పండ్లు తినడం వల్ల కడుపులో వెంటనే పులియడం (ఫెర్మెంటేషన్) జరుగుతుందనే అభిప్రాయం చాలామందిలో ఉంది. అయితే వాస్తవానికి కడుపులో ఉండే అధిక ఆమ్లత్వం నిజమైన ఫెర్మెంటేషన్‌ను అడ్డుకుంటుంది. అయినప్పటికీ భారీ భోజనం తర్వాత పండ్లు తీసుకుంటే జీర్ణక్రియ ఆలస్యం కావడం వల్ల గ్యాస్, ఉబ్బరం, అసౌకర్యం వంటి సమస్యలు కనిపిస్తాయి. వ్యక్తి జీర్ణశక్తి, పేగుల్లో ఉండే మంచి బ్యాక్టీరియా (గట్ మైక్రోబయోటా),



మొత్తం జీర్ణవ్యవస్థ ఆరోగ్యం వంటి అంశాలపై ఈ ప్రభావం ఆధారపడి ఉంటుంది.ఈ లక్షణాలు కనిపిస్తే..భారీగా భోజనం చేసిన తర్వాత జీర్ణాశయం ఆ ఆహారాన్ని జీర్ణం చేయడానికి ఎక్కువ సమయం తీసుకుంటుంది. ఈ సమయంలో పండ్లు కూడా కడుపులో ఎక్కువసేపు ఉండటంతో కొందరిలో ఉబ్బరం, భారంగా అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీనిని చాలామంది పొరపాటున పండ్లు కడుపులో పులిశాయని భావిస్తారు. పండ్లలో ఉండే సహజ చక్కెరలు సాధారణంగా త్వరగా జీర్ణమవుతాయి. కానీ అవి భారీ భోజనం తర్వాత తీసుకుంటే, ఇప్పటికే జీర్ణక్రియలో నిమగ్నమైన జీర్ణాశయంపై అదనపు భారం పడుతుంది. దీంతో గ్యాస్ ఏర్పడటం, కడుపు నిండిపోయిన భావన, అసౌకర్యం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంటుంది. రాత్రి భోజనంలో అన్నం, రొట్టెలు, ప్రోటీన్లు, కొవ్వులు వంటి విభిన్న ఆహార పదార్థాలు కలిపి తీసుకున్నప్పుడు వాటి జీర్ణ సమయం కూడా వేర్వేరుగా ఉంటుంది. ఈ నేపథ్యంలో వెంటనే పండ్లు తింటే కొందరిలో జీర్ణక్రియ మందగించి ఉబ్బరం లేదా గ్యాస్ సమస్యలు కనిపిస్తాయి. అయితే ఇది ప్రతి ఒక్కరిలో ఒకే విధంగా ఉండదు.సమయమే ముఖ్యం..సమస్య పండ్లలో లేదని, వాటిని తినే సమయమే ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. పండ్లు కొవ్వులు, ప్రోటీన్లతో పోలిస్తే వేగంగా జీర్ణమవుతాయి. కానీ భారీ భోజనం చేసిన వెంటనే వాటిని తీసుకుంటే జీర్ణక్రియలో అంతరాయం ఏర్పడి అసౌకర్యం కలిగే అవకాశం ఉంటుంది. ఇరిటబుల్ బవెల్ సింద్రోమ్ తరచూ ఎసిడిటీ, బలహీనమైన జీర్ణశక్తి లేదా ఇతర గట్ సమస్యలు ఉన్నవారిలో రాత్రి భోజనం తర్వాత పండ్లు తినడం వల్ల లక్షణాలు మరింత ఎక్కువయ్యే అవకాశం ఉంటుంది. అలాంటి వారు తమ ఆహారపు అలవాట్ల విషయంలో పోషకాహార నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. పండ్లు తినడానికి ఉదయం ఖాళీ కడుపుతో తీసుకోవడం ఉత్తమ సమయంగా భావిస్తారు. ఈ సమయంలో జీర్ణక్రియ వేగంగా సాగడంతో పాటు పోషకాల శోషణ కూడా మెరుగ్గా జరుగుతుంది. అలాగే రెండు భోజనాల మధ్య పండ్లు తీసుకోవడం కూడా మంచి అలవాటే.

## ఢిల్లీలో జరిగిన పరిణామాలు చూస్తే ఎవరూ చలించకుండా ఉండరు




**హైదరాబాద్ :** మోదీపై పోరాడుతుంటే ఇక్కడ చోటాభాయ్‌కు ఎందుకు కోపమని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. ఢిల్లీలో పార్టీలకు అతీతంగా నిరసనలు కొనసాగుతున్నా యని అన్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత కదం తొక్కుతున్నారని వివరించారు. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద యువత గళం విప్పుతున్నారని అన్న ఆయన, విద్యార్థుల పోరాటానికి అండగా ఉండేందుకే నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. ఢిల్లీలో విద్యార్థు లు, యువతపై లాఠీఛార్జ్‌కు నిరసనగా వారి పోరాటానికి సంఘీభావంగా ఇందిరాపార్క్? వద్ద బీఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమం చేప ట్టింది. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ధర్నాలో పాల్గొని విద్యార్థులకు మద్దతుగా సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యువత పోరాటాన్ని మలినం చేయొద్దు : రాజకీయ అజెండాలతో యువత పోరాటాన్ని మలినం చేయవద్దని కేటీఆర్ హితవు పలికారు. ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన దాడులు చూస్తే బాధేస్తుందన్నారు. 'మోదీ, అమిత్‌షా కుర్చీలు అడిగారా అధికారం కోరారా? రాజీనామా చేసి ప్రభుత్వాన్ని అప్పగించాలని యువత కోరారా అన్యాయం జరిగిన విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు' అని కేటీఆర్ పేర్కొన్నారు. విద్యార్థులకు న్యాయం జరగాలని సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్ష చేపట్టారన్నారు. జవాబుదారీతనం, విద్యా విధానంలో సంస్కరణలు చేపట్టాలని కోరుతూ ఆయన నిరసన చేపట్టారని కేటీఆర్ తెలిపారు. నిరసనలను మీడియా చూపకపోయినా జెన్ జీ సోషల్ మీడియా దేశం మొత్తాన్ని కదిలించిందన్నారు. పీఎం మోదీకి భయపడి సీఎం రేవంత్ కొట్లాడటం లేదు : ఢిల్లీలో ఇంత జరుగుతుంటే సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ వెళ్లి దాక్కున్నారని కేటీఆర్ విమర్శించారు. దేశం అంతటా మోదీ, ధర్మేంద్ర ప్రధాన్?లను ప్రశ్నిస్తుంటే రేవంత్ రెడ్డి ఇక్కడ కేసీఆర్?, కేసీఆర్? అని అంటున్నారని ఎద్దేవా చేశారు. పేపర్?లీక్?కు తనకు సంబంధం అని మాట్లాడితే లీగల్?నోటీసులు పంపించినట్లు వివరించారు. రేవంత్ రెడ్డి తన ఆరోపణ రుజువు చేసి ఇదే ఇందిరాపార్క్? వద్ద తనను ఉరితీయవచ్చని కేటీఆర్ సవాల్ విసిరారు. మోదీకి భయపడి రేవంత్ రెడ్డి కొట్లాడటం లేదని ఎద్దేవా తోనే(జెన్? జీ) మోదీ పెట్టుకున్నారు. ఆయన జాగ్రత్త పడాలి. యువత తలచుకుంటే కొద్ది రోజుల క్రితమే నేపాల్?లో ప్రభుత్వం కుప్పకూలింది. శ్రీలంకలో దేశం విడిచి వెళ్లే వరకు ఉరికిచ్చి కొట్టారు. పిల్లలు ఉద్యమం చేస్తుంటే దేశ ద్రోహులు అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఉడుత ఊపులు, ఐటీ, సీబీఐ, ఈడీకి ఈ జనరేషన్ భయపడదు. పొట్టు పొట్టు ఆకలితో ఉన్న జెన్ జీ మెట్టు మెట్టు ఎక్కుతారు. తల్లిదండ్రులకు కూడా చెప్పకుండా పిల్లలు ఢిల్లీ వెళ్లి అద్భుత పోరాట పటిమ కనబరుస్తోంది. ఢిల్లీలో జరిగిన పరిణామాలు చూస్తే ఎవరూ చలించకుండా ఉండరు. సోనమ్ వాంగ్‌చుక్, విద్యార్థులు గాంధేయ మార్గంలో నిరసన తెలుపుతుంటే ఎందుకు పోలీసుల దాష్టీకం"–కేటీఆర్, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడుమోదీపై పోరాడుతుంటే చోటాభాయ్?కు ఎందుకు కోపం : తమ పార్టీ అధినేత కేసీఆర్? ఆదేశాల మేరకు మొత్తం బీఆర్ఎస్ పార్టీ విద్యార్థులకు సంఘీభావంగా వచ్చిందని, ఈ విషయంలో ఎలాంటి రాజకీయం లేదని కేటీఆర్ అన్నారు. ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై పెట్టిన కేసులు వెంటనే విత్?డ్రా చేయాలన్నారు. మోదీ ప్రభుత్వంపై కొట్లాడేందుకు తాము వస్తుంటే ఇక్కడ చోటాభాయ్?కు ఎందుకు కోపమని కేటీఆర్ ప్రశ్నించారు. యూత్? కాంగ్రెస్ వాళ్లు తన కారుకు అడ్డుపడ్డారన్నారు. ఢిల్లీలో ధర్నా చేస్తున్న పిల్లల్ని కొడుతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు నోరుమెదపట్లేదని ప్రశ్నించారు.

## మంజీరా డ్యామ్‌ను ఎకో టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేయాలి



**సంగారెడ్డి :** జిల్లాలోని మంజీరా డ్యామ్ ( ను 'అమృత్ ధరోహర్' పథకం కింద ఎకో టూరిజం కేంద్రం ( ) గా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ () కేంద్రాన్ని కోరారు. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తో కలిసి శుక్రవారం కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. మంజీరా డ్యామ్ ను ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తూ, దానికి సంబంధించిన వెట్‌ల్యాండ్‌కు అంతర్జాతీయ రామ్‌సార్ గుర్తింపు లభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మంజీరా నదిపై నిర్మించిన మంజీరా డ్యామ్ తెలంగాణలో అత్యంత కీలకమైన జలాశయాల్లో ఒకటని వివరించారు. సంగారెడ్డి, మెదక్ జిల్లాలతో పాటు పరిసర ప్రాంతాలకు తాగు,సాగునీరు అందించడంలో ముఖ్య భూమిక పోషిస్తున్నదని వెల్లడించారు .మంజీరా డ్యామ్ చుట్టూ ఉన్న ప్రకృతి సౌందర్యం, జీవవైవిధ్యం ఎకో టూరిజం అభివృద్ధికి విశేష అవకాశాలను కల్పిస్తోందని తెలిపారు. సమీపంలోని మంజీరా వన్యప్రాణుల అభయారణ్యం, అందులోని మొసళ్లు, మంచినీటి తాబేళ్లు, అనేక జలచర జీవులకు నిలయంగా ఉండటంతో పాటు, ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామంగా నిలిచిందని మంత్రి దృష్టికి తెచ్చారు. మంజీరా వెట్‌ల్యాండ్‌లో సుమారు 313 రకాల పక్షులు, వాటిలో 117 రకాల వలస పక్షులు ప్రతి అనువైన ఆవాసాలుగా ఉండటంతో ఈ ప్రాంతం తెలంగాణలో అత్యంత ప్రాధాన్యత జీవవైవిధ్యమైనదిగా గుర్తింపు పొందిందన్నారు.

## ఒక్క విద్యావ్యవస్థ కాదు అన్ని వ్యవస్థల్లో దేశం దిగజారిపోతోంది




**హైదరాబాద్ :** దేశంలో ఒక్క విద్యా వ్యస్థ కాదు అన్ని వ్యవస్థలు దిగజారిపోయాయని జెన్‌జీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జికి నిరసనగా శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపటిన నిరసనకు వేలాది మంది తరలివచ్చారు. విద్యార్థుల ఉద్యమంపై తప్పుడు ప్రచారాన్ని ఖండించారు. ఈ సందర్భంగా ఓ విద్యార్థిని మాట్లాడుతూ.. నీట్ పేపర్ లీకేజీతో ఆవేదనతో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు.ఎంతో మంది పిల్లలు, వాళ్ల తల్లిదండ్రులు బాధలో ఉన్నా కేంద్ర ప్రభుత్వానికి పట్టింపు లేదని విమర్శించారు. అలాగే దేశంలో పెట్రోల్ ధరలు, రూపాయి విలువ ఇంకా ఎన్నో వ్యవస్థలు దెబ్బతిన్నాయి. అన్ని మారాలని కోరుకుంటున్నామని తెలిపారు. మెయిన్ స్ట్రీమ్ మీడియా పూర్తిగా అమ్ముడుపోయిందని స్పష్టంగా కనిపిస్తుంది. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని స్పష్టం చేశారు.

## తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు ఆగస్టులో ఎన్నికలు నిర్వహిస్తున్న సర్కార్




**హైదరాబాద్ :** తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగుల చిరకాల కోరిక నెరవేరబోతోంది. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న ఆర్టీసీ ఉద్యోగుల్ని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియకు సంబంధించి కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఓ ఆలోచన చేస్తున్నట్లు సమాచారం.. కార్మిక సంఘం ఎన్నికలు ఆగస్టు మూడో వారంలో నిర్వహించే అవకాశాలు ఉన్నాయి అంటున్నారు. అన్ని కుదిరితే డిసెంబరు 9న ఆర్టీసీ ఉద్యోగుల విలీనంపై కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని సమాచారం. ఈలోపు విలీన ప్రక్రియకు సంబంధించిన కసరత్తు జరిగే అవకాశం ఉందంటున్నారు.తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ సిబ్బంది సమ్మె సందర్భంగా ఉద్యోగులు ప్రతిపాదించిన డిమాండ్లలో చాలావరకు నెరవేర్చింది. ఇక విలీన ప్రక్రియ మాత్రమే మిగిలి ఉంది.. అలాగే గుర్తింపు కార్మిక సంఘానికి ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. అందుకే ముందు గుర్తింపు కార్మిక సంఘం కోసం ఎన్నికలు జరిపి.. అనంతరం ప్రభుత్వంలో విలీనం చేపడతామని ప్రభుత్వం తెలిపింది. దీంతో గుర్తింనె కార్మిక సంఘం ఎన్నికల నిర్వహణ కోసం తెలంగాణ ప్రభుత్వం.. నోడల్ అధికారిగా లేబర్ జాయింట్ కమిషనర్ సునీతను నియమించింది. మొత్తానికి ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల వేడి ముందే మొదలైంది. ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికలకు రంగం సిద్ధం కావడంతో కార్మిక సంఘాలు రంగంలోకి దిగాయి. ఇప్పటికే డిపోల వారీగా ప్రచారం కూడా ముమ్మరం చేశాయి. రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గెలిచిన సంఘాన్ని విలీనానికి సంబంధించిన విధివిధానాల రూపకల్పనలో భాగస్వామ్యం చేస్తామని ప్రకటించడంతో కార్మిక సంఘాలు ఎన్నికల్లో గెలుపు కోసం కష్టపడుతున్నాయి. డిసెంబరు 9న విలీన ప్రక్రియ తుది ప్రకటన చేసే అంశంపై ఆర్టీసీ యాజమాన్యానికి ప్రభుత్వం నుంచి ఇప్పటికే సంకేతాలు అందినట్లు సమాచారం. మొత్తం మీద తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగుల చిరకాల కోరిక అయిన ప్రభుత్వంలో విలీన ప్రక్రియ కల నెరవేరబోతోంది.తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు ఏప్రిల్ నెలలో సమ్మె చేశారు. ఉద్యోగులు ప్రభుత్వంలో విలీనం సహా యాజమాన్యం ముందు 32 డిమాండ్లు పెట్టారు. కార్మిక సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కూడా కోరారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతభత్యాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.. దాదాపు అన్ని డిమాండ్లు నెరవేర్చారు.. ఇప్పుడు ఎన్నికలు సహా విలీనపై ఫోకస్ పెట్టారు.

## భాగ్యనగరానికి జీసీసీల క్యూ - వేలల్లో ఉద్యోగాలు కల్పిస్తున్న కార్పొరేట్ దిగ్గజాలు



**హైదరాబాద్ :** మహానగర పరిధిలోని ఐటీ కారిడార్లలంటే కేవలం పెట్టుబడులు రావడం, రియల్ ఎస్టేట్ విస్తరణ మాత్రమే కాదు. తెలం గాణ యువత భవితవ్యానికి సరికొత్త నిశ్శబ్ద విప్లవం. ప్రపంచ దిగ్గజ కార్పొరేట్ కంపెనీలు తమ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల(జీసీసీ) కోసం హైదరాబాద్‌ను ఆశ్రయిస్తున్నాయి. దీంతో రాష్ట్రానికి ఉపాధి, ఆర్థికాభివృద్ధి, నూతన ఆవిష్కరణలు అనే మూడు ప్రధానమైన ప్రయోజనాలు చేకూరుతున్నాయి. ఏటా ఉద్యోగాల కోసం హైదరాబాద్‌ను ఎంచుకుంటున్న లక్ష మందికి పైగా యువతకు ఈ విప్లవం ఆశాజనకంగా నిలుస్తోందిఆరు నెలల్లోనే 43 జీసీసీలు : కృత్రిమ మేధ, సంప్రదాయ ఐటీ సేవల రంగం, లేఆఫ్ సమస్యలను ఎదుర్కొంటున్న తరుణంలో ఉద్యోగ సృష్టి కోసం జీసీసీలను ఇంజిన్?గా మలిచే దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రెండున్నర సంవత్సరాల కాలంలో 202 జీసీసీలు హైదరాబాద్‌లో కొలువుదీరాయి. 2024లో 75, 2025లో 84 జీసీసీలు ఏర్పాటుకాగా, ఈ ఏడాది ఆరు నెలల్లనే 43 జీసీసీలను నగరంలో స్థాపించేం దుకు పలు ప్రముఖ కంపెనీలు ముందుకొ చ్చాయి. ఒక్కో జీసీసీ దాదాపు వెయ్యి వరకు ప్రత్యక్షంగా, 3 వేల వరకు పరోక్షంగా ఉపాధి కల్పిస్తాయని ప్రభుత్వం చెబుతోంది. బెంగళూరుతో పోటీ పడేలా : ప్రస్తుతానికి హైదరాబాద్‌లో జీసీసీల సంఖ్య 450 మార్క్?ను దాటేసింది. ఈ ఏడాదే మరో 100 వరకు తీసుకొచ్చేలా ప్రభుత్వం కార్యాచరణను రూపొందించింది. దేశంలో జీసీసీలకు అతిపెద్ద కేంద్రంగా నిలుస్తున్న బెంగళూరును హైదరాబాద్? ఇప్పటికీ అధిగమించడం లేదు. కానీ, ఇక్కడి నైపుణ్యం కలిగిన మానవ వనరులు, మౌలిక వసతుల ద్వారా బెంగళూరుకు సమానంగా పోటీ పడేలా, ప్రపంచ జీసీసీ మ్యాప్?పైన హైదరాబాద్?ను బలంగా నిలబెట్టాయి. టెక్నాలజీ రంగానికే అగ్రస్థానం : హైదరాబాద్?లో ఏర్పాటైన జీసీసీల్లో 28 శాతం వాటాతో సాంకేతిక రంగం అగ్ర స్థానంలో నిలుస్తోంది. దీంతో ప్రపంచ డిజిటల్ టాలెంట్?కు కేంద్రంగా భారత్ పురోగతి సాధిస్తోందని తెలపడానికి ఇదే నిదర్శనమని నిపుణులు వేశ్లేషిస్తున్నారు. ఈ క్రమంలోనే సెమీకండక్టర్, హెల్త్, తయారీ వంటి వ్యూహాత్మక రంగాల్లోనూ పెట్టుబడులు పెరగడం విశేషం. ఏఐ, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ టెక్నాలజీపై నైపుణ్యం ఉన్న యువతకు రానున్న రోజుల్లో భారీ ఎత్తున ఉద్యోగ అవకాశాలు లభించే ఆస్కారముందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

## బీఆర్ఎస్‌లోనే ఉంటా.. పార్టీ మారడం లేదు



**హైదరాబాద్ :** తాను బీఆర్ఎస్ పార్టీ మారడం లేదని అవన్నీ ఊహాగానాలేనని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం బోయినపల్లి క్యాంప్ కార్యాలయంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇటీవల తాను బీఆర్ఎస్‌ను వీడుతున్నానని వస్తున్న పూర్తి అవాస్తమన్నారు. కేటీఆర్ 125 ఏండ్లు ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. కాగా, ఇటీవల సోషల్ మీడియాలో మల్లారెడ్డి బీజేపీలో చేరుతున్నాడనే ప్రచారానికి చెక్ పెట్టినట్లయింది.

## జనగామలో రోడ్డు ప్రమాదం.. ఇద్దరి మృతి




**జనగామ జిల్లా, జులై 24 :** జనగామ జిల్లాలోని పాలకుర్తి మండలంలో రోడ్డు ప్రమాదం జరిగింది. బమ్మెర శివారులో రోడ్డుపై ఆగి ఉన్న లారీని వేగంగా వచ్చిన బైక్ ఢీకొనడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.
మృతులను నర్సింగపురం తండాకు చెందిన కేతావత్ నరేందర్, బాదావత్ తిరుపతిగా పోలీసులు గుర్తించారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు సహాయక చర్యలు చేపట్టారు. అప్పటికే ఇద్దరు యువకులు మృతి చెందినట్లుగా స్థానికులు తెలిపారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదానికి గల కారణాలపై వివరాలు సేకరిస్తున్నారు. ఈ ఘటన ఎలా జరిగింది? అనే అంశాలపై పోలీసులు విచారణ చేస్తున్నారు. పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

## ఒకేసారి మూడు నెలల బియ్యం




**తొర్రూరు(మహబుబాబాద్):** ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయాలని కేంద్రప్రభుత్వం మరోమారు నిర్ణయించింది. ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలలకు సంబంధించిన రైస్‌ను లబ్ధిదారులకు ప్రభుత్వం ఒకేసారి ఇవ్వనున్నారు. దీని కోసం జిల్లా పౌరసరఫరా అధికారులు రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరా ప్రక్రియను చేపట్టారు. ఆగస్టులో మూడు నెలలకు సంబం ధించిన బియ్యాన్ని రేషన్‌కార్డు దారులకు ఇవ్వనున్నారు. ఒక్కొక్కరికీ 18 కిలోలు. మహబూబాబాద్ జిల్లాలోని 18మండలాల్లో 558 రేషన్ షాపులు ఉన్నాయి. వీటి ద్వారా ప్రతీనెల 5,200 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సరఫరా చేస్తున్నారు. దీనికి గాను ప్రతీనెల 1 నుంచి 15వ తేదీ వరకు రేషన్ షాపులు తెరిచి ఉంటాయి. కానీ, ఆగస్టులో మాత్రం 22 రోజు లు షాపులు తెరిచి ఉంటాయని పౌరసరఫరా అధికారులు తెలిపారు. ఓటీపీ, ఎఫ్ఆర్ఎస్ విధానంలో బియ్యం పంపిణీ జరుగుతుంది. జిల్లాలో 2,78,712 రేషన్ కార్డుల్లో 8,23,423 మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరికి గాను ప్రతీ ఒక్కరికి 6 కిలోల చొప్పున 18 కిలోల బియ్యం అందజేయనున్నారు. ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలి. రేషన్ కార్డుల లబ్ధిదారులందరు ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. జిల్లాలో 6,50,000 మంది లబ్ధిదారులు ఈ కేవైసీ పూర్తి చేసుకున్నారని మిగిలిన 1,67,000 మంది లబ్ధిదారులు ఈకేవైసీ చేసుకోలేదని సుమారు 70 శాతం పూర్తికా వచ్చిందన్నారు. మిగిలిన లబ్ధిదారులం దరు ఈనెల 31 తేదీలోగా ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని అధికారులు తెలుపుతున్నారు. దీని కోసం రేషన్ షాపులు తీసి ఉంచాలని డీలర్లను అధికారులు ఆదేశించారు. మూడు నెలల రేషన్ బియ్యం కోటా ఒకేసారి విడుదల చేస్తుండడంతో తమకు శ్రమ అధికమవుతుందని డీలర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. షాపులు చిన్న ఇండ్లలో ఉండడంతో నిల్వ సామర్థ్యం లేకపోవడం మూడునెలల కోటా పట్టకపోవడం వంటి సమస్యలు ఉన్నాయని దీంతో పాటు తూకంలో తరుగు వస్తుందని వాపోతున్నారు. గతంలో కూడా రెండుసార్లు ఇచ్చిన రేషన్ కోటాలో తరుగు వచ్చి నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పాస్ యంత్రాలు సక్రమంగా పనిచే యకపోవడం సిగ్నల్ అందకపోవడం, వినియోగదారుల వేలిముద్రలు పెట్టడం కష్టమవుతోంది. ఒక్కొక్కరికి 20 నిముషాల సమయం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈకేవైసీ తప్పనిసరి..జాటోతు రమేష్, జిల్లా సివిల్ సప్లయీస్ అధికారి లబ్ధిదారులు తప్పనిసరిగా ఈకేవైసీని రేషన్ షాపుల్లో పూర్తి చేసుకోవాలి. రేషన్‌కార్డులో నమోదైన ప్రతీ కుటుంబ సభ్యుడు తమకు కేటాయించిన షాపుకు వెళ్లి బయోమె ట్రిక్ ద్వారా ఈకేవైసీ చేయించుకోవాలి. సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందుకునేందుకు ఇది ఉపయోగపడుతుంది. మూడునెలల రేషన్ పంపిణీపై ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రాగానే పంపిణీ చేస్తాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా షాపులకు రేషన్ బియ్యం పంపిణీ జరుగుతుంది.

మన విశ్వం
VOICE OF THE PEOPLE-POWER OF TRUTH
తెలుగు వార్తా దినపత్రిక
శనివారం, జూలై 25, 2026



# మళ్లీ ఇంగ్లాండ్ టెస్టు కెప్టెన్‌గా జో రూట్!



అంతర్జాతీయ క్రికెట్ నుంచి బెన్ స్టోక్స్ అనూహ్యంగా రిటైర్మెంట్ ప్రకటించడంతో ఇంగ్లాండ్ టెస్టు జట్టుకు కొత్త కెప్టెన్ ఎంపిక అనివార్యమైంది. ఈ సమయంలో టెస్ట్ జట్టు డిప్యూటీగా, వన్డే, టీ20 జట్టు కెప్టెన్‌గా ఉన్న హ్యారీ బ్రూక్ వైపే ఈసీబీ మొగ్గుచూపుతుందని అంతా భావించారు. అతడికే టెస్ట్ కెప్టెన్సీ ఇస్తుందని అంచనా వేశారు. కానీ ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు అందుకు సిద్ధంగా లేదని సమాచారం. సీనియర్ ప్లేయర్ జో రూట్‌కు టెస్ట్ కెప్టెన్సీ అప్పగించాలని ఈసీబీ భావిస్తోందట.వచ్చే ఏడాది స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరిగే ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ వరకు జో రూటే ఇంగ్లాండ్ టెస్ట్ జట్టును నడిపించే అవకాశం ఉందని 'ది అథ్లెటిక్' నివేదించింది. ఆగస్టు 19 నుంచి పాకిస్థాన్‌తో జరగనున్న మూడు టెస్టుల సిరీస్ నుంచి రూట్ కెప్టెన్సీ ప్రయాణం మళ్లీ మొదలుకానున్నట్లు సమాచారం. ఇంగ్లాండ్ వైట్ బాల్ జట్ల కెప్టెన్‌గా ఉన్న హ్యారీ బ్రూక్ రాబోయే వన్డే ప్రపంచకప్ కోసం దృష్టి పెట్టాలని బోర్డు భావిస్తోంది. దీంతో టెస్టు జట్టు బాధ్యతలను అనుభవజ్ఞుడైన జో రూట్‌కే అప్పగించాలని ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు నిర్ణయానికి వచ్చిందట. న్యూజిలాండ్‌తో ఇటీవల ముగిసిన టెస్టు సిరీస్‌లో ఎదురైన ఓటమి తర్వాత ఇంగ్లాండ్ మేనేజ్‌మెంట్ జట్టులో పలు మార్పులు చేస్తోంది. ప్రధాన కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్‌ను టెస్టు కోచ్ నుంచి తప్పుకున్నాడు. టెస్ట్ జట్టు తాత్కాలిక కోచ్‌గా మార్కస్ ట్రెస్కోథిక్ బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. కాగా జో రూట్ గతంలోనూ ఇంగ్లాండ్ కెప్టెన్‌గా ఉన్నాడు. 2017 నుంచి 2022 వరకు ఇంగ్లాండ్ జట్టును నడిపించాడు. మొత్తం 64 టెస్టుల్లో కెప్టెన్‌గా వ్యవహరించి 27 విజయాలను అందించాడు. అయితే 2022లో ఆ జట్టు ఆడిన 17 టెస్టుల్లో కేవలం ఒకే ఒక్క విజయం సాధించడంతో తీవ్ర విమర్శలు ఎదుర్కొని రూట్ కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. అయితే ప్రస్తుత క్లిష్ట సమయంలో జట్టును మళ్లీ విజయాల బాట పట్టించడానికి ఇంగ్లాండ్ జట్టులో కెప్టెన్సీకి రూట్ కంటే మెరుగైన ప్రత్యామ్నాయం మరొకటి లేదని బోర్డు భావిస్తోందట.

# ఏషియన్ గేమ్స్ క్వార్టర్స్‌కు భారత జట్లు




జపాన్‌లో సెప్టెంబరు 19 నుంచి అక్టోబర్ 4 వరకు జరగనున్న ఏషియన్ గేమ్స్‌లో భారత పురుషుల, మహిళల క్రికెట్ జట్లు నేరుగా క్వార్టర్ ఫైనల్ రౌండ్?కు అర్హత సాధించాయి. ఈ పోటీల్లో క్రికెట్ మ్యాచ్‌లను టీ20 ఫార్మాట్‌లో నిర్వహించనున్నారు. 2023లో చైనాలో జరిగిన ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకాలు సాధించిన భారత పురుషుల, మహిళల జట్లు డిఫెండింగ్ ఛాంపియన్‌లుగా ఈ ఈవెంట్‌లో బరిలోకి దిగబోతున్నాయి. పురుషుల విభాగంలో భారత్‌తో పాటు పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక టాప్ సీడ్ జట్లుగా క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించాయి. పురుషుల విభాగంలో మిగిలిన 4 క్వార్టర్ ఫైనల్స్ బెర్తుల కోసం మొత్తంగా 6 జట్లు పోటీ పడుతున్నాయి. గ్రూప్-ఏలో అఫ్గానిస్థాన్, జపాన్, నేపాల్.. గ్రూప్-బీలో హాంకాంగ్ చైనా, మలేషియా, ఒమన్ ఉన్నాయి. ప్రతి గ్రూప్‌లో తొలి 2 స్థానాల్లో నిలిచిన జట్లు టాప్-8కు అర్హత సాధిస్తాయి. సెప్టెంబర్ 28న భారత్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ ఆడనుంది. అక్టోబర్ 1న సెమీ ఫైనల్స్, 3న కాంస్య పతక మ్యాచ్ జరగనుంది. ఇక అదే రోజు గోల్డ్ మెడల్ మ్యాచ్ నిర్వహించనున్నారు. మరోవైపు మహిళల విభాగంలో 8 జట్లకు డైరెక్ట్ నాకౌట్ విధానంలో సెప్టెంబర్ 17 నుంచి 22 వరకు మ్యాచ్‌లు జరుగుతాయి. క్వార్టర్ ఫైనల్స్‌లో జపాన్‌తో భారత్, బంగ్లాదేశ్‌తో చైనా, శ్రీలంకతో మలేషియా, పాకిస్థాన్‌తో థాయ్‌లాండ్ తలపడనున్నాయి.

ఏషియన్ గేమ్స్‌కు భారత పురుషుల జట్టు..శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), రవి బిష్ణోయ్, అభిషేక్ శర్మ, నితీశ్ కుమార్ రెడ్డి, జస్‌ప్రీత్ బుమ్రా, సంజు శాంసన్, అక్షర్ పటేల్, హర్షిత్ రాణా, ఇషాన్ కిషన్, వాషింగ్టన్ సుందర్, అర్షదీప్ సింగ్, శివమ్ దూబే, వరుణ్ చక్రవర్తి, వైభవ్ సూర్యవంశీ

ఏషియన్ గేమ్స్‌కు భారత మహిళల జట్టు: హర్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షెఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ, రిచా గోష్, జి. కమిలిని, భారతి ఫుల్మాలి, శ్రీ చరణి, రేణుకా ఠాకూర్, అరుంధతి రెడ్డి, క్రాంతి గౌడ్, నందిని శర్మ, శ్రేయాంక పాటిల్, రాధా యాదవ్

# మయాంక్ యాదవ్ అద్వితీయమైన బౌలింగ్

## మయాంక్ ప్రదర్శనతోనే విజయం సాధించాం
## టీమిండియా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్




మయాంక్ యాదవ్ అద్వితీయమైన బౌలింగ్ ప్రదర్శనతోనే జింబాబ్వేతో తొలి టీ20లో విజయం సాధించామని టీమిండియా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అన్నాడు. మయాంక్ అద్భుత బౌలింగ్ ప్రదర్శనతో విజయానికి ప్లాట్‌ఫామ్ సెట్ చేశాడని, ఆ తర్వాత వైభవ్ విధ్వంసకర బ్యాటింగ్‌తో పనిని పూర్తి చేశాడని పేర్కొన్నాడు. మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా హరారే వేదికగా గురువారం జరిగిన తొలి మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన భారత్ 7 వికెట్ల తేడాతో జింబాబ్వేను చిత్తు చేసింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన శ్రేయస్ అయ్యర్.. కెప్టెన్‌గా తొలి విజయం సాధించడం సంతోషంగా ఉందని చెప్పాడు. 'కెప్టెన్‌గా తొలి విజయం సాధించడం చాలా సంతోషంగా ఉంది. ఇంతకంటే ఆనందమైన విషయం మరొకటి లేదు. మా ఆటగాళ్లు ప్రణాళికలను అమలు చేసిన తీరు చాలా బాగుంది. ముందే చెప్పినట్లుగా పిచ్‌లో బౌన్స్ ఉంది. ముఖ్యంగా హార్డ్ లెంగ్త్ నుంచి మంచి బౌన్స్ లభించింది. మ్యాచ్ ప్రారంభంలో బౌన్స్‌లో వైవిధ్యం కూడా కనిపించింది. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ పిచ్ తీరు దాదాపు ఒకేలా ఉంది. కానీ మయాంక్ యాదవ్ మాకు అద్భుతమైన ఆరంభాన్ని అందించాడు. అతను తన లెంగ్త్‌ను నియంత్రిస్తూ.. ప్రత్యర్థి బ్యాటర్లకు పరుగులు తీసే అవకాశం ఇవ్వకుండా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఆ తర్వాత పవర్ ప్లేలో వైభవ్ సూర్యవంశీ వచ్చి మాకు అదిరిపోయే ఆరంభాన్ని అందించాడు. జింబాబ్వేను ఆలౌట్ చేయాలని అనుకోలేదు. ఏ జట్టులోనైనా సరే.. ఇన్నింగ్స్‌ను చివరి వరకు తీసుకెళ్లి గౌరవప్రదమైన స్కోర్ అందించే బ్యాటర్ ఒకరు ఉంటారు. వాళ్లు పిచ్ పరిస్థితులను బాగా అర్థం చేసుకొని, భాగస్వామ్యాలు నెలకొల్పడం ప్రారంభించారు. నేను మాత్రం బౌలర్లందర్నీ రొటేట్ చేశాను. ఎందుకంటే ఇక్కడి పరిస్థితులకు అలవాటు పడాలని భావించాను.వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ అద్భుతంగా ఉంది. అతను ఫియర్‌లెస్ యంగ్ బ్యాటర్. అతను ఆడిన విధానం అసాధారణం. అతనికి ఇక్కడ ఆడిన అనుభవం ఉంది. ఇక్కడి పిచ్‌లపై మంచి అవగాహన ఉంది. అండర్ 19 ఫైనల్లో అతను 175 పరుగులు చేశాడనుకుంటా. అందుకే మైదానంలోకి అడుగుపెట్టగానే అతనిలో అపారమైన ఆత్మవిశ్వాసం కనిపించింది. అతని బ్యాటింగ్ చూడటం చాలా సంతోషంగా ఉంది. ఈ సిరీస్‌కి ఇది చాలా మంచి ఆరంభం.'అని శ్రేయస్ అయ్యర్ చెప్పుకొచ్చాడు.

## జుడోలో మరో వికెట్.. ఈసారి రజత విజేతపై వేటు..!



కామన్వెల్త్ గేమ్స్‌లో పతకాలు కొల్లగొట్టాలనుకున్న భారత జుడో (జీబఎశీ)లకు వరసగా షాక్‌లు తగులుతున్నాయి. గత ఎడిషన్‌లో రజతంతో ఈసారి ఫేవరెట్‌గా బరిలోకి దిగాలనుకున్న తులికా మాన్‌పై జాతీయ డ్రగ్స్ నిరోధక సంస్థ నిషేధం విధించింది. గత 12 నెలల్లో మూడుసార్లు ఆమె డోప్ పరీక్షలో విఫలమవ్వడమే అందుకు కారణం. దాంతో కామన్వెల్త్‌లో పోటీ పడేందుకు ఆమెను అనర్హురాలిగా ప్రకటించింది నాడా.స్కాట్లాండ్‌లోని గ్లాస్గో వేదికగా జరుగుతున్న కామన్వెల్త్ క్రీడల్లో జుడో పోటీలకు ముందే క్రీడాకారులు నిష్క్రమిస్తున్నారు. జూలై 31 నుంచి జూడో ఫైట్ మొదలవ్వనుండగా.. తులికా మాన్‌పై నాడా నిసేధం విధించింది. మూడుసార్లు డోప్ పరీక్షలో విఫలమవ్వడంతో ఆమెను స్క్వాడ్ నుంచి తప్పించామని జుడో కోచ్ తెలిపాడు. ఇదివరకే డోప్ పరీక్షలో తేలిపోయిన జూడో ఆరుణ్ కుమార్ పోటీల నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే.

# లక్ష్మణ్ జట్టును నడిపించిన తీరు అమోఘం

## లక్ష్మణ్ హెడ్ కోచ్‌గా కొనసాగించాలి
## డిమాండ్ చేస్తున్న ఇండియా ఫ్యాన్స్



జింబాబ్వే పర్యటనలో శుభారంభం చేసిన టీమిండియా.. తమ వరుస పరాజయాల పరంపరకు బ్రేక్ వేసింది. పసికూన ఐర్లాండ్‌తో పాటు ఇంగ్లండ్‌తో సిరీస్‌ల్లో క్లీన్ స్వీప్ అయిన భారత్ తీవ్ర విమర్శలను ఎదుర్కొంది. వరుసగా 7 మ్యాచ్‌ల్లో ఒక్క విజయం సాధించలేకపోయిన భారత్.. జింబాబ్వే పర్యటనలో ఊరట విజయాన్ని అందుకుంది.మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా గురువారం హరారే వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన భారత్ 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌కు ఇదే తొలి విజయం. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో టీమిండియా అదరగొట్టింది. బౌలింగ్‌లో మయాంక్ యాదవ్ అద్వితీయమైన ప్రదర్శన కనబర్చగా.. బ్యాటింగ్‌లో వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. అయితే ఈ పర్యటనకు టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ దూరంగా ఉండగా.. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్(సీఓఈ) డైరెక్టర్ వీవీఎస్ లక్ష్మణ్ కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు. అతని సపోర్ట్ స్టాఫ్ కూడా టీమిండియాకు సేవలందిస్తుంది. గంభీర్‌తో పాటు అతని సపోర్ట్ స్టాఫ్‌కు ఈ పర్యటనను విశ్రాంతి కల్పించారు.వీవీఎస్ లక్ష్మణ్ పర్యవేక్షణలో టీమిండియా తొలి విజయం సాధించడంతో ఆయననే హెడ్ కోచ్‌గా కొనసాగించాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు. జింబాబ్వేతో మ్యాచ్‌లో భారత బౌలింగ్ బాగుందని, అనుభవం లేని బౌలర్లతో లక్ష్మణ్ జట్టును నడిపించిన తీరు అమోఘమని కొనియాడుతున్నారు. కనీసం టీ20 ఫార్మాట్‌లోనైనా లక్ష్మణ్‌ను కోచ్‌గా కొనసాగించాలని బీసీసీఐని కోరుతున్నారు. టీమ్ ప్లానింగ్ అద్భుతంగా ఉందని ప్రశంసిస్తున్నారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 125 పరుగులే చేసింది. వెస్లీ మధెవెరే(34 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 39), తడివానషే మరుమాని(20 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 27 నాటౌట్) టాప్ స్కోరర్లుగా నిలవగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. భారత బౌలర్లలో మయాంక్ యాదవ్(2/18), ప్రిన్స్ యాదవ్(2/16) రెండేసి వికెట్లు తీయగా.. శివమ్ దూబే, రవి బిష్ణోయ్ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం భారత్ 13.2 ఓవర్లలోనే 3 వికెట్లకు 126 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ(19 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 50) విధ్వంసకర హాఫ్ సెంచరీతో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఇషాన్ కిషన్(24 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 35), శ్రేయస్ అయ్యర్(24 బంతుల్లో 3 ఫోర్లతో 28 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడారు. జింబాబ్వే బౌలర్లలో బ్లెస్సింగ్ ముజరబానీ రెండు వికెట్లు తీయగా.. రిచర్డ్ నగర్వా ఒక వికెట్ పడగొట్టాడు.

# 'ఫిడే' సింహాసనంపై భారత చెస్ దిగ్గజం..!




భారత చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్‌కు అరుదైన గౌరవం లభించింది. చదరంగం ఆటలో సుదీర్ఘ అనుభవమున్న ఆనంద్ అంతర్జాతీయ చెస్ సమాఖ్య మధ్యంతర అధ్యక్షుడిగా నియమితులయ్యాడు. ప్రస్తుతం ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్న ఆయన.. కొన్ని రోజులు తాత్కాలిక ప్రెసిడెంట్‌గా సేవలందిచనున్నాడు. ప్రస్తుత అధ్యక్షుడు అర్కాడీ ద్వొర్కోవిచ్‌పై యూరోపియన్ యూనియన్ ఆంక్షలు విధించడంతో తాత్కాలిక ప్రాతిపదికన భారత లెజెండ్‌కు అధ్యక్ష బాధ్యతలు కట్టబెట్టింది ఫిడే. ఈ విషయాన్ని శుక్రవారం ఎక్స్ వేదికగా అధికారికంగా వెల్లడించిందీ సంస్థ.భారత మొట్టమొదటి గ్రాండ్‌మాస్టర్ విశ్వనాథన్ ఆనంద్ ఫిడే తాత్కాలిక అధ్యక్షుడిగా నియమితులయ్యాడు. ప్రస్తుతం ప్రెసిడెంట్‌గా ఉన్న అర్కాడీ ద్వొర్కోవిచ్‌పై యూరోపియన్ యూనియన్ ఆంక్షలు విధించడంతో ఆనంద్ కొన్నిరోజులు ఈ పదవిలో కొనసాగనున్నాడు. ఉక్రెయిన్‌తో యుద్ధం జరుగుతున్నందున.. రష్యా ఆటగాళ్లను అర్కాడీ లక్ష్యంగా చేసుకోవడంపై ఆగ్రహించిన యూరోపియన్ యూనియన్ ఆయనపై వేటు వేసింది.

# రణబలి విడుదలపై అయోమయం

## దసరా లేదా దీపావళికి తీసుకువచ్చే యత్నం




కథానాయకుడు విజయ్ దేవరకొండ.. దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ కలయికలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం 'రణబాలి'. టీ సిరీస్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. రష్మిక కథానాయిక. ఆర్నాల్డ్ వోస్లూ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ సినిమాని సెప్టెంబరు 11న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు గతంలో ప్రకటించారు. కానీ, ఇప్పుడిది ఆ తేదీకి రాకపోవచ్చనే సంకేతాలందుతున్నాయి. ప్రస్తుతం ఈ సినిమాని దసరా లేదా దీపావళి బరిలో దించేందుకు చిత్ర నిర్మాతలు ప్రణాళికలు రచిస్తున్నట్లు సమాచారం. ఒకవేళ చిరంజీవి 'విశ్వంభర' దసరాకి రానట్లయితే అక్టోబరు 16న దీన్ని తెరపైకి తీసుకురావాలని.. లేదంటే దీపావళి సందర్భంగా నవంబరు 6న విడుదల చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశముంది. ఇది 1854 – 1878 మధ్య బ్రిటిష్ పాలనా కాలంలో జరిగిన కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న సినిమా. విజయ్ ఇందులో ఓ యోధుడి పాత్రలో అలరించనున్నారు. ఈ చిత్రానికి అజయ్ – అతుల్ సంగీతమందిస్తున్నారు.

# మరో డిఫరెంట్ ప్రేమకథ..

# చెన్నై లవ్ స్టోరీ



కిరణ్ అబ్బవరం 'చెన్నై లవ్‌స్టోరీ' ఫస్ట్ గ్లింప్స్ నుంచే సినిమాపై ఆసక్తిని పెంచించింది. తొలిప్రేమ గురించి చెప్పే సంభాషణలు ఉత్సాహాన్ని పెంచాయి. 'కలర్ ఫోటో', 'బేబీ' చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు సాయి రాజేశ్ ఈ చిత్రానికి కథ ఇవ్వడం, ఈ సినిమా క్లాసిక్ అవుతుందనే కోణంలో చేసిన ప్రచారం? ఇవన్నీ సినిమాపై అంచనాలు పెంచాయి. ప్రేమించిన వ్యక్తి పెళ్లి మండపంలోనే మోసం చేయడంతో నివి (శ్రీ గౌరీ ప్రియ) కుంగిపోతుంది. అలాంటి సమయంలో ఆమె జీవితంలోకి అడుగుపెట్టిన స్టీవెన్ శంకర్ (కిరణ్ అబ్బవరం) మళ్లీ ప్రేమ, జీవితంపై ఆశలు చిగురించేలా చేస్తాడు. ఈ ఇద్దరి స్నేహం ప్రేమగా మారుతుంది. కానీ విధి ఈ ప్రేమకథను ఊహించని మలుపు తిప్పుతుంది. ఏమిటా మలుపు? ఈ కథకు ఎలాంటి ముగింపు దొరికిందన్నదే 'చెన్నై లవ్ స్టోరీ' కథ. ప్రేమకు ఫాంటసీ జోడించిన కథ ఇది. ప్రేమలో విఫలమై దేవదాసులా మారిన కథానాయిక కోణంలో కథను ప్రారంభించడం తొలి సగానికి కొత్తదనాన్ని తీసుకొచ్చింది. స్టీవెన్ శంకర్ నివి జీవితంలోకి అడుగుపెట్టిన తర్వాత ఇద్దరి మధ్య పెరిగే అనుబంధం, ప్రేమ సహజంగా ఆకట్టుకుంటాయి. ఇంటర్వెల్ ట్విస్ట్ సినిమాపై అంచనాలను మరింత పెంచుతుంది. ద్వితీయార్ధంలో దర్శకుడు కథను పూర్తిగా ఫాంటసీ వైపు మళ్లిస్తాడు. అది ఇదివరకే వచ్చిన 'ఎందుకంటే? ప్రేమంట!' సినిమాను గుర్తు చేసినా, 'చెన్నై లవ్‌స్టోరీ' ఆత్మ వేరు. హీరో పాత్రలో వచ్చే జెలసీ కావాల్సిన వినోదాన్ని పంచుతుంది. ప్రీ క్లైమాక్స్, క్లైమాక్స్‌లో వచ్చే ఎమోషన్స్ హత్తుకునేలా ఉంటాయి. ప్రేమ విషయంలో రెండు పాత్రల మధ్య కాస్త గందరగోళం ఏర్పడినప్పటికీ, ఈ సినిమాకు దర్శకుడు ఇచ్చిన క్లైమాక్స్ హత్తుకునేలా ఉంటుంది. స్టీవెన్ శంకర్ పాత్రలో కిరణ్ అబ్బవరం చూపించే అమాయకత్వం, చలాకీతనం సహజంగా ఉంటాయి. చాలా ఎమోషన్ ఉన్న పాత్ర ఇది. దర్శకుడు కావాలనే తన కల, అలాగే నివితో ప్రేమ, తను అనాథ అనే భావం.. ఇవన్నీ సహజంగా పలికించాడు. నివి పాత్రలో శ్రీగౌరీ ప్రియ ఈ సినిమాకు మరో ప్రధాన బలంగా నిలిచింది. ఆమె నటన చాలా హుందాగా ఉంది. ఈ జోడీ తెరపై అందంగా కనిపించింది. దర్శకుడు రవి నంబూరి సాయి రాజేశ్ కథలోని భావోద్వేగాలను తెరపై చక్కగా ఆవిష్కరించారు. సాంకేతికంగా మణిశర్మ సంగీతం సినిమాకు ప్రాణం పోశాయి. 'గుర్తుందా', 'వదలనే' పాటలు చక్కగా కుదిరాయి. విశ్వాస్ డేనియల్ ఛాయాగ్రహణం, చెన్నై వాతారవణం, వర్షం, కొన్ని క్లాసిక్ సినిమాలని గుర్తు చేసే ఫ్రేమ్స్, ఉన్నతమైన నిర్మాణ విలువలు సినిమాకు మరింత అందాన్ని తీసుకొచ్చాయి.




# విశ్వనాథ్ అండ్ సన్స్... తమిళ సినిమానే

## తెలుగులో డబ్ చేసి విడుదల చేస్తున్నాం

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న అత్యంత ఆసక్తికర చిత్రాల్లో 'విశ్వనాథ్ అండ్ సన్స్' ఒకటి. తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. సూర్యకు జోడీగా యువ నటి మమితా బైజు నటిస్తుండగా, ఆగస్టు 14న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.సినిమా విడుదలకు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో దర్శకుడు వెంకీ అట్లూరి తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఈ సినిమాపై చాలా రోజులుగా ప్రచారంలో ఉన్న ఒక ముఖ్యమైన విషయానికి క్లారిటీ ఇచ్చారు. ఇప్పటివరకు ఈ చిత్రాన్ని తమిళం, తెలుగు భాషల్లో ఒకేసారి చిత్రీకరించిన ద్విభాషా సినిమాగా చాలా మంది భావించారు. అయితే అది పూర్తిగా నిజం కాదని ఆయన స్పష్టం చేశారు. 'విశ్వనాథ్ అండ్ సన్స్‌ను పూర్తిగా తమిళ భాషలో మాత్రమే చిత్రీకరించాం. తర్వాత తెలుగు ప్రేక్షకుల కోసం డబ్బింగ్ వెర్షన్‌ను విడుదల చేస్తున్నాం. ఇది బైలింగ్వల్ సినిమా కాదు' అని వెల్లడించారు. దీంతో ఈ చిత్రంపై నెలకొన్న సందేహాలకు తెరపడింది. తెలుగు నిర్మాతలు నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్న కారణంగా ఈ సినిమాను చాలా మంది తెలుగు–తమిళ ద్విభాషా చిత్రంగా భావించారు. కానీ దర్శకుడి తాజా వ్యాఖ్యలతో ఇది తమిళ చిత్రంగానే రూపొంది, తెలుగులో డబ్ అవుతున్న సినిమా అని స్పష్టమైంది. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, ప్రచార చిత్రాలు, సూర్య స్టైలిష్ లుక్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా కుటుంబ భావోద్వేగాలతో పాటు కమర్షియల్ అంశాలు కలగలిపిన కథతో ఈ సినిమా తెరకెక్కుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. విడుదలకు ముందే మంచి బజ్‌ను సొంతం చేసుకున్న 'విశ్వనాథ్ అండ్ సన్స్' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.

# మంగళవారం మూవీకి సీక్వెల్




తెలుగు సినీ పరిశ్రమలో తనదైన మేకింగ్ స్టైల్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు అజయ్ భూపతి మరోసారి ప్రేక్షకులను థ్రిల్ చేసేందుకు సిద్ధమవుతున్నారు. 'ఆర్ఎక్స్ 100' సినిమాతో దర్శకుడిగా సంచలన విజయాన్ని అందుకున్న ఆయన, 'మహాసముద్రం' తో నిరాశపరిచినా, 'మంగళవారం' చిత్రంతో మళ్లీ బ్లాక్‌బస్టర్ హిట్ సాధించారు. గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కిన ఆ మిస్టరీ థ్రిల్లర్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ప్రస్తుతం అజయ్ భూపతి దర్శకత్వంలో రూపొందిన 'శ్రీనివాస మంగాపురం' చిత్రం జూలై 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. జయకృష్ణ ఘట్టమనేని హీరోగా పరిచయం అవుతున్న ఈ సినిమాలో రషా తడానీ హీరోయిన్‌గా నటిస్తుండగా, మోహన్ బాబు, నరేష్, బ్రహ్మాజీ కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా పాల్గొన్న ఇంటర్వ్యూలో అజయ్ భూపతి తన తదుపరి ప్రాజెక్ట్‌పై ఆసక్తికర విషయాలు వెల్లడించారు.'మంగళవారం' చిత్రానికి సీక్వెల్‌పై వస్తున్న వార్తలకు అజయ్ భూపతి అధికారికంగా స్పందించారు. 'మంగళవారం 2' తప్పకుండా తెరకెక్కుతుంది. ఈసారి ప్రేక్షకులు ఊహించని స్థాయిలో కథను సిద్ధం చేస్తున్నాం. మొదటి భాగానికి పూర్తి భిన్నంగా, మరింత థ్రిల్లింగ్ అనుభూతిని అందించేలా సినిమా ఉంటుంది' అని తెలిపారు. ఈసారి కథలో సూపర్ నేచురల్ అంశాలకు పెద్దపీట వేస్తున్నామని అజయ్ భూపతి వెల్లడించారు. ప్రతి పాత్ర, ప్రతి సంఘటన ప్రేక్షకులను చివరి వరకు ఉత్కంఠకు గురిచేసేలా కథను రూపొందిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం 'శ్రీనివాస మంగాపురం' పనుల్లో పూర్తిగా బిజీగా ఉన్నానని, ఆ సినిమా విడుదలైన తర్వాత పూర్తిస్థాయిలో 'మంగళవారం 2' స్క్రిప్ట్‌పై దృష్టి పెడతానని తెలిపారు. ఫిల్మ్ నగర్ వర్గాల సమాచారం ప్రకారం, 'మంగళవారం 2' కథను అజయ్ భూపతి దర్శకుడు కొరటాల శివకు వినిపించినట్లు తెలుస్తోంది. కథ నచ్చడంతో ఆయన తన నిర్మాణ సంస్థ యువసుధా ఆర్ట్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మించేందుకు ఆసక్తి చూపుతున్నారనే ప్రచారం జరుగుతోంది. అజయ్ భూపతి తాజా వ్యాఖ్యలతో 'మంగళవారం 2' టాలీవుడ్‌లో ఇప్పటి నుంచే హాట్ టాపిక్‌గా మారింది. అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# 'ది ఒడిస్సీ'ని మహాభారతంతో పోల్చిన ఆషికారంగనాథ్!



హాలీవుడ్ దర్శకుడు క్రిస్టోఫర్ నోలన్ తెరకెక్కించిన –ది ఒడిస్సి– వరల్డ్ వైడ్ ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో చెప్పాల్సిన పనిలేదు. భారత్ లోనూ సినిమాకు అసాధారణమైన ఫాలోయింగ్ దక్కుతోంది. రొటీన్ సినిమాలు చూసి బోర్ కొట్టిన జనాలంతా ఒడిస్సీ వైపు మళ్లుతున్నారు. –అవతార్– తర్వాత ఆ రేంజ్ సినిమా లేకపోవడంతో? ఒడిస్సికి ప్రేక్షకులంతా పట్టం కడుతున్నారు. సినిమా లో శాస్త్రీయత, మానసిక భావోద్వేగాలు , విజువల్ వండర్స్ ఎంతగానో ఆకట్టుకుం టున్నాయి. తాజాగా ఈసినిమా గురించి టాలెంటెడ్ హీరోయిన్ ఆషికా రంగనాథ్ చేసిన వ్యాఖ్యలు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ సినిమాలోని కొన్ని కీలక అంశాలు మన పురాణాలైన మహాభారతాన్ని తలపించేలా ఉన్నాయని ఆషికా అభిప్రాయపడ్డారు. క్రిస్టోఫర్ నోలన్ కథా శైలి , ఆయన ఎంచుకున్న దృశ్యాలు తనను ఎంతగానో ఆకట్టుకుంటాయని పేర్కొన్నారు. –ది ఒడిస్సీ– చిత్రానికి సంబంధించిన విశేషాలను పరిశీలిస్తు న్నప్పుడు అందులోని సంఘర్షణలు, పాత్రల ప్రయాణం అచ్చం మన భారతీయ ఇతిహాసమైన మహాభారతంలోని ఘట్టాలను గుర్తుచేశాయని వెల్లడించారు. పశ్చిమ దేశాల పురాణ గాథ అయినప్పటికీ అందులో లోతైన భావోద్వేగాలు.. సత్యాలను పోలి ఉన్నాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న గొప్ప కథలన్నీ మానవ స్వభావం, ధర్మం, పోరాటం చుట్టూనే తిరుగుతాయని చెప్పడానికి ఈ పోలిక ఉదాహరణగా నిలుస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. హాలీవుడ్ స్థాయి టెక్నాలజీతో తెరకెక్కిన ఇలాంటి గ్లోబల్ ప్రాజెక్ట్‌లు భారతీయ సాంస్కృతిక ఇతిహాసాలతో ఎంతగా కనెక్ట్ అయి ఉంటాయో ఈ వ్యాఖ్యలు మరోసారి స్పష్టం చేస్తున్నాయి. ఆషికా రంగనాథ్ చేసిన కామెంట్స్ చర్చకే పరిమితం కాలేదు. ఈస్ట్ .. వెస్ట్ కల్చర్స్ మధ్య ఉన్న కథా పరమైన సారూప్యతలను బయటపెట్టాయి. ఏ దేశంలో పుట్టిన కథ అయినా? మూలాలు , నైతిక విలువలు ఒకేలా ఉంటాయని చెప్పడానికి ఇది నిదర్శనమని మరోసారి తేట తెల్లమవుతోంది. –అవతార్– కాన్సెప్ట్ కూడా భారత్ మూలాల నుంచి తీసుకున్నదే. ఆసినిమాలో పాండోరా ప్రపంచం, నావి జాతి జీవన విధానం, ప్రకృతితో వారికున్న విడదీయరాని అనుబంధం ఇవన్నీ అచ్చమైన భారతీయ సంస్కృతికి, హిందూ పురాణాలకు అద్దం పడుతున్నట్లుగా ఉంటుందనే చర్చ ఎప్పట్నుంచో ఉంది. ముఖ్యంగా ఈ చిత్రంలోని పలు కీలక అంశాలు భారత దేశపు ప్రాచీన మూలాలను గుర్తు చేస్తుంటాయి. సినిమాలో మానవులు నీలం రంగులో చూపించే నావి జాతి పాత్రలు, వాటి రూపురేఖలు హిందూ పురాణాల్లోని దైవిక రూపాలను పోలి ఉంటాయి.

# అమెరికా ప్రచారంలో రామాయణ టీమ్

దర్శకుడు నితీశ్ తివారీ ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తోన్న పౌరాణిక దృశ్యకావ్యం 'రామాయణ' గ్లోబల్ ప్రమోషన్స్ జోరందుకున్నాయి. అమెరికాలో జరుగుతోన్న ప్రముఖ శాన్ డియాగో కామిక్–కాన్ 2026 వేడుకల్లో చిత్ర బృందం పాల్గొని సందడి చేసింది. రణ్‌బీర్ కపూర్, యశ్, దర్శకుడు నితీశ్ తివారీతో పాటు నిర్మాత నమిత్ మల్హోత్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రణ్‌బీర్ కపూర్‌పై యశ్ ప్రశంసలు కురిపించారు.
'రాముడి పాత్ర పోషించడం చాలా కష్టం. రణ్‌బీర్ కపూర్ గొప్పగా నటించాడు. ఈ పాత్ర కోసం చాలా కష్టపడ్డారు. ఈ సినిమా చూసినప్పుడు అతడి నిబద్ధత కనిపిస్తుంది. ఇలాంటి సినిమాను చిత్రీకరించాలంటే సంకల్ప బలం ఉండాలి. మంచి టీమ్ ఉన్నప్పుడు ప్రతీది కలిసి వస్తుంది. ఈ సినిమా ప్రారంభించాక జీవితానికి సంబంధించిన ఎన్నో విషయాలను అర్థం చేసుకోవడం మొదలుపెట్టాం. మేకప్ నుంచి లుక్స్ వరకూ సాంకేతికంగా ఇది ఎంతో సవాలుతో కూడుకున్న పని. మా శక్తివంచన లేకుండా కృషి చేశాం' అని యశ్ అన్నారు. ఈ సినిమా ట్రైలర్ నేడు విడుదల కావాల్సి ఉండగా.. వాయిదా పడింది. అంతర్జాతీయ స్థాయిలో విడుదల చేయాలని టీమ్ భావిస్తోంది. త్వరలో కొత్త విడుదల తేదీని ప్రకటిస్తామని నిర్మాత తెలిపారు.




"MANA VISHWAM" vide PRGI Registration No. "TGTEL/26/A4450" Printed by SRI VENKATESWARA PRINTING SOLUTIONS, Published by Nameendla Pramod on behalf of Nameendla Pramod, printed at 11-1/B/42, BPM GREEN LANDS COLONY, PRVATHAPUR, MEDIPALLY MANDAL AND DIVISION, GHMC, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500098 and published at H No 2-96, Geesugonda, Gorrekunta editor Nameendla Pramod. Gmail- manavishwamtelugudaily@gmail.com, Cell- 6305638569